

నేటి దినపత్రిక

# సూర్య

శనివారం
24 ఫిబ్రవరి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


# చరిత్రలో నిలిచేలా పేదలందరికీ ఇళ్ల పట్టాలు



## మాట నిలబెట్టుకున్నా..

**ఇళ్లు కట్టించేందుకు రూ.1100 కోట్లు మంజూరు**

**నా రాజకీయ జీవితంలో ఏ పొరపాటు చేయలేదు**

**ఉమ్మడి జిల్లాలో వైసీపి జెండాను ఎగురవేద్దాం**

**ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా, ఒంగోలులో నిరుపేదలందరికి ఇళ్ల పట్టాల కలను సాకారం చేశానని, అందుకు రూ.231 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి మిగతా 3లో

ఒంగోలు, మేజర్‌న్యూస్: పేద ప్రజల ఆనందమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకు పోతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కింద రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా పంపిణీ చేసిన 31.19 లక్షల ఇళ్ల స్థలాలను ఆ పేద అక్కచెల్లెమ్మల పేరుమీదగానే సంపూర్ణ హక్కులు కల్పిస్తూ, రిజిస్ట్రేషన్ కూడా చేసి కన్వేయన్స్ డీడ్స్ అందించే కార్యక్రమాన్ని ఒంగోలులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు ఇళ్ల స్థలాలిచ్చే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ 58 నెలల కాలంలో వేసిన ప్రతిఅడుగు ప్రతి అడుగూ పేదల జీవితాలు మారాలి, వారి బతుకులు మారాలి, పేద పిల్లలు ఎదగాలి, భవిష్యత్‌లో పేదరికం నుంచి బయటకొచ్చే పరిస్థితి రావాలని ప్రతి



అడుగూ పడింది. పేదలకు ఒక న్యాయం, పెద్దలకు మరో న్యాయం ఉండటానికి వీల్లేదని, పేదలకిచ్చే ఇళ్ల పట్టాలను కూడా రాష్ట్రంలో ఐఏఎస్ అధికారులకు గానీ, లేకపోతే ఇతర ప్రముఖులకు, ఎమ్మెల్యేలకు పట్టాలు ఇచ్చినప్పుడు, ఏ నిబంధనలైతే వాళ్లకు పెడతామో అటువంటి నిబంధనలే, అటువంటి రిజిస్ట్రేషన్ ఇచ్చి కన్వేయన్స్ డీడ్ ఇచ్చేలా మన పేదలందరికీ జరగాలని, మొట్ట మొదటి సారిగా రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా పేదలకిచ్చే ఇళ్లపట్టాలను డీపట్టాలుగా కాకుండా ఏకంగా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చే కార్యక్రమం జరుగుతోంది. ఇప్పుడు పేద

మిగతా 3లో



**వైద్య, విద్య రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం**

**మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట**

**ప్రజలందరి శ్రేయస్సును కోరుకునే ప్రభుత్వానికి అండగా ఉండాలి**

**లబ్దిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ**

**ఎన్.అగ్రహారం బహిరంగ సభలో సిఎం జగన్మోహన్‌రెడ్డి**

# తెదేపాకు పూర్వ వైభవం తీసుకురావాలి

పర్చూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం పై ప్రతి కార్యకర్త యుద్ధానికి సిద్ధం కావాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో క్లస్టర్ల రెండో పరిధిలోని బొబ్బేపల్లి జొన్న తాళి రాజు గారి పాలెం చిమ్మిరిబండ ద్రోణాదుల దర్శి గ్రామాల ముఖ్య నేతలు, మండల కమిటీ సభ్యులు, బూతు కన్వీనర్లు పేజీ నేస్తం సభ్యులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విధ్వంసం అరాచక పాలన సాధనంపెందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో అధోగతి పాలయిందని...



చంద్రబాబు తోని మళ్ళీ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. చంద్రన్న పాలన కోసం ప్రజలంతా ఎదురుచూస్తున్నారని... రాష్ట్రం ప్రగతి బాట పట్టాలంటే చంద్రన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్రంలో విధ్వంసం మిగతా 3లో



**జగన్ ప్రభుత్వంపై యుద్ధానికి సిద్ధం కావాలి**

**బూత్ స్థాయిలో పార్టీని పటిష్ట పరచాలి**

**రాజధాని లేని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్**

**చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యం**

**నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం**

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి**

## తెలుగుదేశంతోనే యువత భవిష్యత్తు: ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో మార్టూరు పోలేరమ్మ గుడి బజార్, విజయనగర్‌కాలనీ వాసులు శుక్రవారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మార్టూరు వీరాంజనేయులు, మార్టూరు శ్రీకాంత్ మార్టూరి సతీష్, తాత అఖిల్, ఉప్పుటూరి పవన్, మణితేజ, ఎస్.కె చాంద్లా, నాగూర్, మౌలాలి, గుంటపల్లి శ్రీను, మార్టూరు శ్రీను, మార్టూరి వెంకటేష్, సాయి పవన్, రాకేష్, తొండపు ఆదినారాయణ, కామినేని జనార్ధన్, పుట్టా అయ్యప్ప స్వామి,గొట్టిపాటి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు. విజయ నగరం కాలనీకి చెందిన కొమర వీర బ్రహ్మం, కొమర శివ, తన్నీరు శ్రీను, బండి చంద్రరావు, బూదయ్య, తోగటి వెంకటసుబ్బయ్య, తుమ్మల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.








# కౌంటింగ్ కేంద్రాలను తక్షణమే ఎంపిక చేయాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో సిఈవో ముఖేష్‌కుమార్ మీనా ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలను తక్షణమే ఫైనలైజ్ చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సి.ఈ.ఓ) ముఖేష్ కుమార్ మీనా స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా జిల్లాలలోని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రకాశం జిల్లాలో 15,691 క్లెయిమ్స్ ఉన్నాయని జిల్లా కలెక్టర్ శ్రీ. ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పగా, వాటిని నాలుగు రోజుల్లోగా పూర్తి చేయాలని సి.ఈ.ఓ. ఆదేశించారు. మొత్తం ఓట్లలో తొలగించాల్సిన ఓట్లు 0.1 శాతం కంటే ఎక్కువ ఉంటే తన అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ముఖేష్ కుమార్ చెప్పారు. పోలింగ్ కేంద్రాలలో తప్పనిసరిగా ఉండాల్సిన మౌలిక వసతులను (ఏ.ఎమ్.ఎఫ్) మరో సారి వెరిఫై చేయాలని దిశా నిర్దేశం చేశారు. సెక్టార్ అధికారులందరూ కలిసి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మ్యాపింగ్ చేయాలని సి.ఈ.ఓ. ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## పేదలందరికీ ఇల్లు ప్రభుత్వ లక్ష్యం
### - జిల్లా కలెక్టర్



బాపట్ల మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా రిజిస్ట్రేషన్ ఖర్చు లేకుండ నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకం ద్వారా ఇళ్ల పట్టాలు అందజేయడం చారిత్రాత్మక నిర్ణయం అని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా అభివర్ణించారు. కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో జిల్లాలో జగనన్న కాలనీలో నివేశన స్థలాలు ఇచ్చిన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాలను కలెక్టర్ రంజిత్ భాష అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సొంత ఆస్తిగా నివేశన స్థలంపై పూర్తి హక్కు కల్పించారని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో 48 వేల మందికి రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలను అందజేసినట్లు తెలిపారు. పేదలకు సొంతిల్లు కల్పించటం పేదల జీవితాలు వెలుగులు నింపుతుందన్నారు. లబ్ధిదారులు తమకు ఇచ్చిన పట్టాలను సచివాలయ కేంద్రాల నుంచి వెంటనే పొంది గృహాలు నిర్మించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, బాపట్ల ఆర్డీవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ 119 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



బాపట్ల టౌన్ మేజర్ న్యూస్ రోటరీ క్లబ్ 119వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు బాపట్ల రోటరీ క్లబ్ కార్యవర్గ సభ్యులు. బాపట్ల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామయ్య మున్సిపల్ ప్రైమరీ స్కూల్ విజయలక్ష్మి పురం నందు విద్యార్థిని విద్యార్థులకు సుమారు 75 మందికి నోట్ బుక్స్, స్వీట్స్, చాక్లెట్స్ పంపిణీ చేశారు అధ్యక్షులు డాక్టర్ రావూరి వీరరాఘవయ్య, జాగర్లమూడి లక్ష్మి, సీనియర్ రొటేరియన్స్ ఇ.హరిబాబు, బుర్లె రామసుబ్బారావు, జేవీ కృష్ణారావు, కోశాధికారి వేజండ్ల శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం కె. దుర్గాదేవి, ఉపాధ్యాయురాలు జి. ప్రగతి మరియు రోటరీ సభ్యులు, విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

## రేపు పాఠశాల 80 వ వార్షికోత్సవవేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామం నందలి తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల 80 వ వార్షికోత్సవం,పాఠశాల సంస్థాపకుల సంస్మరణ దినోత్సవ వేడుకలు 25వ తేదీ జరగనున్నట్లు పాఠశాల పాలకవర్గం,ఉపాధ్యాయ బృందం శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకల్లో జాతీయ పతాకాన్ని భట్టిప్రోలు పిఎసిఎస్ చైర్ పర్సన్ గుమ్మడి సాంబశివరావు,ఎన్ సి సీ పతాకాన్ని భట్టిప్రోలు ఎస్ ఐ కాసుల శ్రీనివాసరావులు ఆవిష్కరిస్తారని తెలిపారు.అనంతరం జరిగే సభలో సభాధ్యక్షులుగా లక్కరాజు సత్యనారాయణ,జ్యోతి ప్రజ్వలన తహసిల్దారు సిహెచ్ పద్మావతి,ముఖ్య అతిథులుగా ఎంపీపీ దావూరి వెంకటలలిత మల్లేశ్వరరావు,జడ్పీటీసీ తిరువీధుల ఉదయభాస్కరి బాలాజీ,గ్రామ సర్పంచ్ ధారా రవికిరణ్మయిచన్నయ్య,ఎంపీడీవో జేబీవీ మల్లికార్జునరావు,ఎంఈఓ లు పి లాజర్,ఎన్ దేవరాజ్,మరియు హెచ్ సి సైకం నాగరాజు తదితరులు పాల్గొననున్నారని వారు పేర్కొ న్నారు.అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రధానం,బాల బాలికలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయని వారు తెలిపారు.

# వైసీపీ సిద్ధం పై... జనసేన పార్టీ యుద్ధం

రేపల్లె, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రకటించిన సిద్ధం పోస్టర్లపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో యుద్ధం ప్రకటించినట్లు జనసేనపార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ తెలుపారు. పట్టణంలోని నిజాంపట్నం రోడ్డు గుంతలు పడిన చోట జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ స్థానిక సమస్యలను అజెండాగా చేసుకుని వైసీపీ పై జనసేన పార్టీ సిద్ధాంతపరమైన యుద్ధం ప్రారంభించినట్లు తెలిపారు సిద్ధం.. కి రోజుకో యుద్ధం..! పేరున కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ప్రకటించారు. అసలు దేనికి సిద్ధం? ఎందుకు సిద్ధం? ఎవరికోసం సిద్ధం అని ప్రశ్నించారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం మే నెల ఆఖరికి రోడ్లపై గుంతలు ఉండకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సాక్షి పేపర్లో ఆదేశించడం తప్ప, ఆచరణలో ఎక్కడా చూడలేదని అన్నారు. చెయ్యని మరమ్మతులకు ప్రజల వద్దనుంచి ప్రతి లీటరు పెట్రోలు,డీజిల్ పై సుమారు ఒక రూపాయి చొప్పున ఈ ప్రభుత్వం కొన్ని వేల కోట్లు వసూలు చేస్తుందని ఆ డబ్బుతో ఎక్కడ కూడా మరమ్మతులు చేయకుండా సిద్ధం..! అనడం సిగ్గుచేటు అన్నారు. రోడ్లు రవాణా వ్యవస్థను గాలికి వదిలేసి,ప్రజలకు ఎంతో అవసరమైన మౌలిక సదుపాయాలను పట్టించుకోకుండా రాష్ట్రాన్ని చీకటిలోకి నెట్టేసిన ఈ ప్రభుత్వం కొన్ని వందల కోట్లు ఖర్చు చేసి సిద్ధం..! బ్యానర్లు వేయడం ప్రజలను మోసం చేయడమే అని విమర్శించారు. ఎన్నికల కోసం వేలకోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి జగన్మోహన్ రెడ్డి సిద్ధమయ్యారని..,జనసేనపార్టీ తెలుగుదేశంపార్టీ ల కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల మౌలిక సదుపాయాల మీద దృష్టి పెట్టి ప్రజల కోసం పనిచేయడానికి సిద్ధంగా ఉందని., అందుకే ఈ కూటమిని ప్రజలు నమ్మి ఓట్లు వేయడానికి సిద్ధమయ్యారని తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ నాయకులు ఈపూరి సురేష్ , గురుబ్రహ్మ రాంబాబు, కొక్కిలిగడ్డ పవన్ కళ్యాణ్ , కొక్కిలిగడ్డ వంశీ కృష్ణ , మునిపల్లె లక్ష్మణ్, శివాజీ , బచ్చు సాయి కృష్ణ ,చింతల పవన్ తేజ, భాను తదితరులు పాల్గొన్నారు.



## వంగవీటి రంగా హత్య కు ప్రధాన సూత్రధారి వైయస్ రాజశేఖర రెడ్డే

**-కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి**



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జననేత వంగవీటి రంగా హత్య గావించబడటంలో,చంద్రబాబు కు సంబంధం ఉందని కాపు కోర్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషు చెప్పడం సిగ్గుచేటని కాపు అసోసియేషన్ కా ర్యదర్శి,కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ రంగా హత్య లో కీలక నిందితుని కి రూ 500 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని బహుమతి గా సిఎం వైయస్ రాజశేఖరరెడ్డి ఇచ్చిన విషయం వాస్తవమే అయినా,వంగవీటి సినిమా కు అభూతకల్పనలు జోడించి,రంగా ను అవమానానికి గురి చేసింది జగన్ కాదా అని శ్రీనివాసరావు ప్రశ్నించారు. వంగవీటి,పరిటాల రవిల హత్య కేసులో ప్రధాన కుట్రదారుడు వైయస్ రాజశేఖర్ రెడ్డే అన్న విషయం మీద బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు.వైయస్ రాజశేఖ రరెడ్డి కారణంగా హైదరాబాద్ లో మత ఘర్షణలలో 400 మంది, మరి యు టిడిపి కార్యకర్తలు 600 మంది హత్యలకు బలయ్యింది వాస్త వం కాదా అని అడపా శేషును, వేల్పూ రి శ్రీనివా సరావు ప్రశ్నించారు.రంగా పేరు మీద జిల్లా పెట్టకుండా అవమానానికి బాధ్యుడు జగన్ కాదా,రంగా ను అవమానం చేసిన గౌతంరెడ్డికి కార్పొరేషన్ ఛైర్మన్ ఇచ్చి,సన్మానం చేసింది జగన్ అన్న విషయం గుర్తు లేదా అని ప్రశ్నించారు. రంగాను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకుండా,సిఎం కాకుండా అనేక కుట్రలు చేసిన వ్యక్తి రాజశేఖరరెడ్డి కాదా అని శ్రీనివాసరావు ప్రశ్నించారు. గతాలు మర్చిపోయి మాట్లాడటం సరికాదని వేల్పూరి పేర్కొన్నారు.

## ఎన్నికల నియమాలను వివరించటం శుభసూచకం:ఎంపీటీసీ తాండ్ర



కర్లపాలెం, మేజర్‌న్యూస్ . కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామంలో ఎన్నికల నియమావళి, నిబం ధనల ను బూత్ స్థాయి అధికారులుగా నియమించబడిన వి ఆర్ ఓ సుధాకరరెడ్డి , ఇంజనీరింగ్ అసిస్టెంట్ సన్నీ ప్రసాద్ లు గ్రామంలోని ప్రజా ప్రతినిదులకు, రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ లకు వివరించటం సంతృప్తికరం అని ఎంపీటీసీ సభ్యులు , బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియజేశారు. బూత్ స్థాయి అధికారులు , ఎన్నికల అధికారులు సూచిం చిన సలహాలను పాటించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రశా ంతంగాను , ఓటింగ్ శాతం అధికంగా నమోదు అయ్యే విధంగాను అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్ర తినిధులు సహకరించాలని కోరారు. సమర్థవంతమైన సచివా లయం ఉద్యోగులను బూత్ స్థాయి అధికారులుగా నియమిం చడం సంతోషదాయకమని ఎంపీటీసీ తాండ్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ, టీడీపీ బూత్ ఏజెంట్ లు పాల్గొన్నారు.

# రైతులు అధిక దిగుబడులు సాధించాలి: డాక్టర్ డిడి స్మిత్



బాపట్ల, మేజర్‌న్యూస్:డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా పంట పోగు మరియు నిర్వహణ అనే అంశంపై దత్తత గ్రామం కావూరి వారి పాలెం బాపట్ల మండలం రైతులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డిడి స్మిత్ శిక్షణ తరగతుల కార్యక్రమ ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతూ రైతులు అందరూ కూడా కాలానికి అనుగుణంగా వస్తున్న ఆధునికత సాంకేతిక పద్ధతులను అనుసరించి రైతులు అధిక దిగుబడి పొందాలని సూచించారు. ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరములు హైడ్రోపోనిక్స్ మట్టి రహిత వ్యవసాయ విధానం, పంట కోత అనంతరం నిలవ జోడింపు అనే అంశంపై అవగాహన కల్పించారు. కళాశాలలో ఉండే వ్యవసాయ యంత్ర పరికరాలు కానీ మరే ఇతర యంత్రాలు గాని దత్తత గ్రామ రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని వారికి ఎప్పుడు కావాలన్నా అద్దె ప్రాదిపదికన తీసుకెళ్లి ఉపయోగించుకోవచ్చు అన్నారు.కావూరి వారి పాలెం నుంచి 30 మంది ఆదర్శ రైతులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాశాల బోధన సిబ్బంది డాక్టర్ కే కృపావతి, డాక్టర్ కే లావణ్య, డాక్టర్ బి విజయ్ కుమార్ రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఇంకా వివిధ భాగాల అధిపతులు డాక్టర్ బి జాన్ వెస్లీ, డాక్టర్ జి రవిబాబు, డాక్టర్ కె వి ఎస్ రామిరెడ్డి, డాక్టర్ ఎం మాధవ, డాక్టర్ ఆర్ గణేష్ బాబు, డాక్టర్ బి రాజు కిరణ్, డాక్టర్ బి హరిబాబు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ కరపత్రాలు పంపిణీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: విశ్వహిందూ పరిషత్ సత్సం గ మహిళ ప్రముఖ్ బండ్రెడ్డి రజిని ఆధ్వర్యంలో బాపట్ల పట్టణం రెండో వార్డు రామకృష్ణాపురం సుబ్రహ్మణ్య స్వామి పుట్ట దగ్గర హనుమాన్ చాలీసా, సుబ్రహ్మణ్య అష్టకం, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించి విశ్వహిందూ పరిషత్ కరపత్రాలు పంపిణీ, తీర్థ ప్రసాదాల వితరణ చేసిన అనంతరం భవన్నారాయణ అయోధ్య విశిష్టత గురించి భక్తులకు వివరించారు. బుర్లే రత్తయ్య, సింగారావు, మద్దుల వెంకటేశ్వర్లు, గృహలక్ష్మి, అంగలకుదురు నటరాజన్, విజయలక్ష్మి, లలిత, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కోన రఘుపతి ఆతిథ్యం స్వీకరించిన వైయస్ విమలారెడ్డి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఎమ్మెస్సార్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న దైవ సేవకుల సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేనత్త వైయస్ విమలా రెడ్డి బాపట్ల నియోజకవర్గం శాసన సభ్యులు కోన రఘుపతి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే కుటుంబీకులు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సార్వత్రిక ఎన్నికల్లో కోనా రఘుపతి అఖండ మెజారిటీతో విజయం సాధించాలని ఏసు ప్రభు ఆశీస్సులు అందరికీ ఉండాలని ప్రార్థన చేశారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి
### -గుర్రం వాణి



బాపట్ల, మేజర్‌న్యూస్: జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని మార్చి 9వ తేదీన బాపట్ల కోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని గుర్రం వాణి బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ తెలిపారు. బాపట్ల కోర్టు ఆవరణలో ఈ విషయమై పోలీసు అధికారులతో, న్యాయవాదులతో,బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది కేసుల పరిష్కారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ ఎం.పవన్ కుమార్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి తెనాలి పీ రాజశేఖర్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీకాంత్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మహేంద్రనాథ్, బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.లీలా కృష్ణ, పోలీసు అధికారులు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# చరిత్రలో నిలిచేలా పేదలందరికీ ఇళ్ల పట్టాలు

**మొదటి పేజీ తరువాయి** పిల్లలకు ఇంగ్లీషు మీడియం, అది కూడా మన గవర్నమెంట్ బడుల్లోనే కార్పొరేట్ బడులకు పోటీగా మన గవర్నమెంట్ బడుల్లో నాడునేడుతో సమూల మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆరోగ్యశ్రీలో ప్రొసీజర్స్ 1000కి మాత్రమే పరిమితం చేసిన పరిస్థితి నుంచి ఇప్పుడు 3300 ప్రొసీజర్లకు తీసుకుపోయిన పరిస్థితి మనం వచ్చిన తర్వాతే జరిగింది. రూ.25 లక్షల వరకు వైద్య సేవలకు సంబంధించి ప్రొసీజర్స్ అన్నీ కూడా ఉచితంగా ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చింది కూడా మీ బిడ్డ ప్రభుత్వం వచ్చిన తర్వాతే. గతంలో ఎప్పుడూ జరగని విధంగా, అందని విధంగా నామినేటెడ్ పదవుల్ని, ఆలయాల్లో బోర్డు ఛైర్మన్లుగానీ, మార్కెట్ కమిటీల్లో ఉన్న ఛైర్మన్ పదవులు గానీ, మేయర్ పదవులు, మున్సిపల్ ఛైర్మన్లు, జెడ్పీ ఛైర్మన్లు, డిప్యూటీ సీఎం, స్పీకర్, కౌన్సిల్ ఛైర్మన్ పదవులు ఇలాంటివన్నీ రావాలంటే, కేవలం పెత్తందార్ల మనుషులు మాత్రమే అనుభవించిన ఈ నామినేషన్ పదవుల్ని ఏకంగా చట్టం చేసి 50 శాతం పేదల చేతుల్లో పెట్టింది కూడా మీ బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాతే. 10 సంవత్సరాలు కాగానే ఈ పట్టాలు ఆటోమేటిక్‌గా అక్కచెల్లెమ్మలు అమ్ముకునేందుకు, ఎవరికైనా వారసత్వంగా ఇచ్చేందుకు, గిఫ్ట్‌గా ఇచ్చేందుకు, పట్టాభూము లున్న వారితో సమంగా మిగతా హక్కులన్నీ కూడా ఈ పట్టాలు పొందిన పేదలందరికీ అవే హక్కులు లభిస్తాయి. 10 సంవత్సరాల తేదీ తర్వాత ఏ తేదీ నుంచి సర్వహక్కులు లభిస్తాయో ఆ తేదీతో సహా స్పష్టంగా మీకు ఇచ్చే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో పేర్కొని ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల ఇళ్ల స్థలాలలో ఇళ్ల నిర్మాణాన్ని కూడా మన ప్రభుత్వమే వేగంగా అడుగులు వేస్తూ పూర్తి చేస్తోంది. ఇదే ఎన్.అగ్రహారంలో, మల్లేశ్వరపురంలో 31 బ్లాక్స్‌లో, వెంగముక్కపాలెం, ఎర్రజెర్లలో మరో 32 బ్లాక్స్‌తో జగనన్న మోడల్ టౌన్ షిప్స్‌కు పూర్తి మౌలిక వసతులతో అభివృద్ధి చేస్తున్నాం. ఎస్టీపీ ప్లాంట్, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, వాటర్ సప్లయ్ కోసం మరో రూ.247 కోట్లు ఖర్చు చేసేలా ఆదేశాలివ్వడం జరిగింది. ఒంగోలు పట్టణానికి, ప్రజలకు మంచి జరిగిస్తూ మరో రూ. 334 కోట్లతో ఒంగోలులో తాగునీటి ఎద్దడిని నివారించే డ్రింకింగ్ వాటర్ స్కీముకు కూడా ఈరోజే ఇక్కడే శంకుస్థాపన చేయడం జరిగింది. ఒకవైపున పేదవాడి గురించి, ప్రజల గురించి మనం ఇన్ని అడుగులు వేగంగా వేస్తుంటే, మరోవైపున ఒక్క ఒంగోలే కాదు, ఏ జిల్లాను చూసినా బాబు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదు, మనం ఇస్తుంటే బాబు అసూయ దాగటం లేదు. అమరావతి అని వీళ్లు చెప్పుకుంటున్న రాజధాని. దేవుడి చల్లని దీవెనలు మన ప్రభుత్వం పట్ల ఇంకా ఉండాలని మనసారా కోరుకుంటున్నట్లు సిఎం జగన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఇన్‌చార్జ్‌లు, కార్పొరేట్లు, ముఖ్యనేతలు, కారయకర్తలు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్నా..

**మొదటి పేజీ తరువాయి** జగన్మోహన్‌రెడ్డికి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్.అగ్రహారం వద్ద జరిగిన బహిరంగ సభలో బాలినేని మాట్లాడారు. రెండు సంవత్సరాలు క్రితమే యరజర్ల వద్ద ఒంగోలులో నిరుపేదలందరికి ఇళ్ల పట్టాలు ఇవ్వాల్సి ఉందని, కాని టిడిపి వారు మైనింగ్ ఏరియా అంటూ కోర్టుకి వెళ్లడంతో ఆగిపోయాయన్నారు. కాని పేదలందరికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలనే తలంపుతో ముఖ్యమంత్రితో మాట్లాడి రూ.231 కోట్లు మంజూరు చేయించానని తెలిపారు. ఇళ్ల పట్టాలు ఇస్తేనే పోటీ చేస్తానని అనేక సందర్భాల్లో చెప్పాను, ఆ మాటను నిలబెట్టుకున్నానని అన్నారు. నా రాజకీయ జీవితంలో ఎలాంటి పొరపాటు చేయలేదు, రైతుల వద్ద డబ్బులు తీసుకున్నానని ఆరోపించే వారు నిరూపిస్తే నా ఆస్తిని మొత్తం వారికి అప్పగిస్తానని సవాల్ విసిరారు. జగనన్న లేఅవుట్‌లో నీటి సరఫరాకు రూ.240 కోట్లు మంజూరు చేశారని, అదే విధంగా ఇళ్ళు కట్టించి ఇచ్చేందుకు కూడా సిఎం జగన్మోహన్‌రెడ్డి రూ.1100 కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు. భరోసా పత్రాలు ఇచ్చిన వారందరికి కచ్చితంగా ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతామని బాలినేని వారికి భరోసా ఇచ్చారు. పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సిఎం జగన్మోహన్‌రెడ్డికి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అన్ని సీట్లు గెలిచి గిఫ్ట్‌గా ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

# 25న పర్చూరులో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం



యద్దనపూడి, మేజర్‌న్యూస్: యద్దనపూడి మండలం పూనూరులో ఈనెల 25న పర్చూరులో జరుగు ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మైనార్టీ నాయకులు కోరారు. ప్రచారం చేపట్టిన రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజ్ సెక్రెటరీ షేక్ అబ్దుల్ రజాక్ పర్చూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మార్టూరు గ్రామ ఉపాధ్యక్షులు సెల్ సుభాని, పూనూరు గ్రామ మాజీ సర్పంచ్ సాంబయ్య, పూనూరు గ్రామ మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# తెదేపాకు పూర్వ వైభవం తీసుకురావాలి

**మొదటి పేజీ తరువాయి** అవినీతి అరాచకం తప్ప ఐదేళ్లలో సాగించిన ప్రగతి ఏమి లేదన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిందని దీనికి ప్రధాన కారణం సైకో పాలనేనన్నారు. గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త నాయకుడు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీకి వీర సైనికులు ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రతి కార్యకర్త కంకణబద్ధులై పని చేయాలన్నారు. 50 రోజుల్లో జరిగే ఎన్నికలు,రాష్ట్ర చరిత్ర ను ప్రగతి ని మార్చనున్నాయన్నారు. రాష్ట్రం అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలంటే తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త విశ్రమించకుండా పనిచేసే రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలన్నారు. బిడ్డల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రగతి కోసం తెలుగుదేశం జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్రం సుభిక్షంగా సస్యమంగా ఉండాలంటే చంద్రన్న ముఖ్యమంత్రి ఏకైక మార్గం అన్నారు. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి కార్యకర్త వ్యూహంతో పని చేయాలని సూచించారు. రానున్న ఎన్నికలే రాష్ట్రఅభివృద్ధి పునాదులకు బాటలువేస్తాయని పేర్కొన్నారు.

# నాడు సంతకాలు పెట్టారు...నేడు గగ్గోలు పెడుతున్నారు: వినుకొండ రాజారావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నాడు సంతకాలు పెట్టారు, నేడు గగ్గోలు పెడుతున్నారని కొన్ని ఉద్యోగ సంఘాలను ఉద్దేశించి ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు వినుకొండ రాజారావు ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గతంలో 11వ పిఆర్సి మిశ్రా కమిషన్ రిపోర్ట్ లేకుండానే చర్చలకు వెళ్లి, సెక్రటరీలు ఇచ్చిన రిపోర్ట్‌ను ఒప్పుకొని దాని ఆధారంగా ప్రభుత్వం దగ్గర ఉద్యోగ హక్కులను ఆనాడే తాకట్టు పెట్టారన్నారని పత్రికా ప్రకటన దుయ్యబట్టారు. ఆ నలుగురు 11వ పి.ఆర్.సికి సంబంధించి నాడు సంతకాలు పెట్టారని నేడు ఉనికి కోసం గగ్గోలు పెడుతున్నారని ఒకవైపు ఒప్పంద ఉద్యమాలు చేస్తూ ఉనికి కోసమే ఈ నాటకాలని, జాయింట్ స్టాప్ కౌన్సిల్ సంఘాల నాయకులు ఉద్యోగుల హక్కులను కాల రాసిన విధానం రాష్ట్ర ఉద్యోగులందరూ గమనిస్తూన్నార న్నారు.



నాడు సంతకాలు పెట్టిన విషయం ఉద్యోగు లందరూ మరువలేని దని, కొత్తగా సాధించి పెట్టేవి ఏమీ లేక పోయినా ఉన్నవి పోగొట్టిన టువంటి చరిత్ర ఈ నాయకులకు దక్కుతుందని, భవిష్యత్ తరాలకు కూడా హక్కులు అడగకుండా చేసిన ఘన చరిత్ర వీళ్ళు మూట కట్టుకున్నారని, వీరి నిర్ణయాలు భవిష్యత్ ఉద్యోగ సమాజానికి కూడా తీరని నష్టం చేశారని, త్వరలో ఎలక్షన్ కోడ్ వస్తున్నం దున ప్రభుత్వం పై వత్తిడి తీసుకొని రావాల్సిన నాయకులు ఉద్యో గుల హక్కులపై నీళ్లు చల్లుతున్నారని, మొదటి నుండి ఈ నాయకుల అవలంభిస్తున్న ఉద్యోగ వ్యతిరేక విధానాలను మా సంఘం హెచ్చరిస్తూనే ఉందని, డిపార్ట్ మెంట్ సంఘా లను, యూని వర్సల్ సంఘాలను, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌తో పాటుగా అన్ని రిజిస్టర్ సంఘాలను చర్చలకు ఆహ్వానించాలని చాలా సార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని, ఇప్పటికైనా ప్రభుత్వ నియమ నిబంధనలను అను సరించి రిజిస్టర్ చేయబడిన సంఘాలను చర్చలకు ఆహ్వానించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు విజ్ఞప్తి చేశారు.

# దంతాల విషయంలో మనం చేసే పెద్ద పొరపాట్లు ఏంటో తెలుసా...!

మనలో చాలా మంది సాధారణంగా నోటి ఆరోగ్యం కోసం రోజుకు కనీసం ఒకటి లేదా రెండుసార్లు పళ్ళను తోముకుంటాము. అది కూడా మేము ఉదయం మరియు రాత్రి పళ్ళు తోముకుంటాము. అయితే మనలో చాలామంది పళ్ళు తోముకునేట ప్పుడు తెలియకుండా కొన్ని తప్పులు చేస్తారు. ఈ తప్పుల వల్ల దంతాలు, చిగుళ్ల ఆరోగ్యం ప్రభావితమవుతుంది. ఈ విధంగా మనం వివిధ నోటి సమస్యలను కూడా ఎదుర్కొంటున్నాము. ఇలాంటి చాలా తప్పులను మేము అర్థం చేసుకున్నాము. ఇప్పుడు మన దంతాల ఆరోగ్యాన్ని పరిరక్షించేటప్పుడు మనం చేసే అతి పెద్ద తప్పులేంటి.. అలా జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలను ఇప్పుడు తెలుసు కుందాం... పళ్ళు నొక్కడం మరియు రుద్దడం దంతాలలో ఉన్న క్రిములను వదిలించుకోవడానికి, చాలా మంది ప్రజలు పళ్ళపై బలంగా బ్రష్ తో రుద్దడం లేదా నొక్కడం వంటివి చేస్తారు. అలా నొక్కి, రుద్దినప్పుడు, దంతాలలో చిక్కుకున్న ధూళిని సరిగా తొలగించలేరు. ఇది చిగుళ్ళు దెబ్బతినడానికి కూడా దారి తీస్తుంది. కాబట్టి ఎల్లప్పుడూ పళ్ళు తోముకునేటప్పుడు, మెత్తగా రుద్దండి మరియు సరైన మృదువైన టూత్ బ్రష్ మరియు టూత్ పేస్టులను ఎంచుకోండి. తినేదాన్ని పట్టించుకోకపోవడం.. మనం ఎక్కువ స్వీట్లు తింటే దంతాలకు ఇబ్బంది ఉంటుందని చాలా మందికి తెలుసు. దంతాలు ఆరోగ్యంగా ఉండాలంటే, కాల్షియం, భాస్వరం మరియు ఫ్లోరిన్ అధికంగా ఉండే ఆహారాన్ని మనం తినాలి. అందులో కాల్షియం ఎక్కువగా ఉండే ఆహారాలు: పాల ఉత్పత్తులు పండ్లు మరియు కూరగాయలు చేపలు చెర్రీస్ గింజలు చిక్కుళ్ళు ఇలా మనం సాధారణంగా మన రోజువారీ అవసరమైన ఫ్లోరిన్ను నీటి నుండి పొందుతాము. అయినప్పటికీ, మీరు ఫ్లోరిన్ తక్కువగా ఉన్న ప్రాంతంలో నివసిస్తుంటే, మీరు పాలు మరియు ఉప్పు వంటి ఎక్కువ ఫ్లోరైడ్ కలిగిన ఆహారాన్ని తినాలి. టూత్‌పేస్ట్ మాత్రమే కాకుండా.. టూత్ బ్రష్ ఒక్కటే దంతాలపై ఉన్న ధూళిని పూర్తిగా తొలగించదు. దంతాల చిగుళ్ళను శు భ్రం చేయడం చాలా ముఖ్యం. అందుకే దంతాల కావిటీస్‌లో చిక్కుకున్న కణాలను తొలగించడానికి దంత ఫ్లాష్‌ను ఉపయోగించడం మంచిది. అదనంగా, నోటిలోని బ్యాక్టీరియాను చంపడానికి, నోటిని మూసీతో శుభ్రం చేయాలి. చిగుళ్ళను విస్మరిస్తున్నారు చిగుళ్ళు బలహీనంగా ఉండి, తగినంత రక్తం రాకపోతే, ఇది పిరియాంటైటిస్ అనే చిగురువాపుకు దారితీస్తుంది. ఈ వ్యాధి చిగుళ్ళు మృదువుగా మరియు వాపుగా మారి రక్తస్రావం కలిగిస్తుంది. అదనంగా, పళ్ళు విప్పుతాయి. కాబట్టి చిగుళ్ళను బలోపేతం చేయడానికి, చిగుళ్ళను టూత్ బ్రష్ తో మసాజ్ చేయండి. అదనంగా ఘన ఆహారాలు బాగా నమలడం మరియు మింగడం చేయాలి. అలాగే, వెచ్చని నీటిలో ఉప్పు కలుపుకుని వాటితో పళ్ళు తోముకుని, నోరు శుభ్రం చేసుకోండి. మీ చిగుళ్ళలో మీకు రక్తస్రావం ఉంటే, మీ దంతవైద్యుడిని సంప్రదించి, అతను లేదా ఆమె సూచించే మందులను క్రమం తప్పకుండా వాడండి. దంతాలపై పసుపు మరకలు.. దంతాల చుట్టూ పసుపు మరకలు ఆహారం మరియు లాలాజలం నుండి ఖనిజాల నిక్షేపణ వల్ల కలుగుతాయి. ఇది తరచుగా దంతాల వెనుక భాగంలో సంభవిస్తుంది. ఇలాంటి పసుపు మరకలను టూత్ బ్రష్ తో తొలగించలేము. ఈ పసుపు మరకలు దంతాల చుట్టూ ఉన్న ఎముకలలో మంటతో పాటు చిగుళ్ల వ్యాధికి కారణమవుతాయి. ప్రధానంగా ఈ పసుపు మరకలు కఠినమైనవి మరియు ప్రత్యేక ఉపకరణాలను ఉపయోగించి దంతవైద్యులు మాత్రమే తొలగించగలరు. కాబట్టి సంవత్సరానికి ఒకసారి దంతవైద్యుడిని సంప్రదించి పళ్ళు తోముకోవాలి. అందువలన దంతాలు ఎక్కువ రోజులు మంచి స్థితిలో ఉంటాయి.

మంచి దంతాల కోసం క్లిప్ చాలా మంది చిన్న వయస్సులోనే పళ్ళు నిటారుగా ఉంచడానికి క్లిప్ పెట్టాలని అనుకుంటారు. కానీ అది పూర్తిగా తప్పు ఆలోచన. చక్కని అందమైన స్మైల్ పొందాలనుకునే వారు, ఏ వయసులో నైనా పళ్ళపై క్లిప్ పెట్టవచ్చు. ఆస్తి దంతాలు మరియు చిగుళ్ళు సాధారణంగా సూటిగా దంతాలు లేని వ్యక్తులు త్వరగా దెబ్బతింటాయి. క్లిప్‌ను ఉంచడానికి మీరు సిగ్గుపడితే, క్లిప్ కనిపించకుండా ఉండటానికి మీరు క్లిప్‌ను దంతాల వెనుక భాగంలో ఉంచవచ్చు. కాబట్టి దీని గురించి మీ వైద్యుడిని అడగడానికి వెనుకాడొద్దు.

## దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్ టాప్స్ పంపిణీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలోని డిగ్రీ,ఆపై కోర్సులు చదువుతున్న 5 గురు దివ్యాంగ విద్యార్థులకు సుమారు రూ.2లక్షలు విలువైన లాప్ టాప్ లను శుక్రవారం బాపట్ల జిల్లా కలెక్టర్, బాపట్ల జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ జిల్లా మేనేజర్ జి. అర్చన ఆధ్వర్యములో లాప్ టాప్ లను లబ్దిదారులుకు అందచేశారు. ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు,వయోవృద్ధుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో అద్దంకి మండలం దానియేలు,,ఏం. శ్రీను, సంతమాగులురు మండలం గుంజి కోటేశ్వరావు, బాపట్లకి చెందిన ఏం సోనీ, చీరాలకి చెందిన ఏం వంశీ లకు అందించారు.

## నూతన ఇంచార్జి బాలాజీని కలిసిన గడ్డం మస్తాన్ వలి



మార్టూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన యడం బాలాజీనీ గడ్డం మస్తాన్వలి, వైఎస్ఆర్సిపి ముస్లిం మైనారిటీ కార్యదర్శి టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం ఖాసింబుడే శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకి శాలువాతో సత్కరించి బోకే అందించారు.

## నేడు శ్రీ భద్రావతి సమేత భావనాబుషి స్వామి వారి కళ్యాణం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలంలోని అద్దేపల్లి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ భద్రావతి సమేత భావన బుషి స్వామి వారి కళ్యాణం శనివారం రాత్రి గం 8 లకు జరుగుతుందని అద్దేపల్లి పద్మశాలీయ బహుత్తమ సంఘం సభ్యులు శుక్రవారం తెలిపారు.స్వామివారి కల్యాణ పూజలో కొర్నిపాటి శ్రీనివాసరావు- రమాదేవి దంపతులు పాల్గొంటారని వారు తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం శ్రీరామ నామ క్షేత్రంలో సమారాధన కార్యక్రమం జరుగుతుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షుల సమీక్షలో బిఎన్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులతో శుక్రవారం సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బి.ఎన్. విజయకుమార్ ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి బూత్‌లలో బాబు స్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం జరిపి టెలిగ్రామ్ బాట్‌లో రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేసి, కుటుంబ సాధికార సారదులు (కె.ఎస్.ఆర్) తొరగా పూర్తి చేయాలని నాయకులను కోరారు. ఈ సమావేశంలో టిడిపి పార్టీకి సంబంధించిన పలు విషయాలపై చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చౌట. శ్రీనివాసరావు, రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక. స్వాములు, చీమకుర్తి మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి. రాఘవరావు, ఎస్.ఎన్.పాడు మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, చీమకుర్తి టౌన్ పార్టీ అధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, చీమకుర్తి మండల సెక్రటరీ వేల్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా: మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: అభిమా నులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు అధైర్యపడకుండా సంయమనం పాటించాలని త్వరలోనే తనభవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని కనిగిరి మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు ప్రకటిం చారు. శుక్రవారం శీలంవారిపల్లె తనని వాస గృహంలో కనిగిరి నియోజ కవర్గంలోని కనిగిరి, పామూరు, వెలిగండ్ల, సి.ఎస్.పురం, పి.సి.పల్లె, హనుమంతునిపాడు మండలాల నుండి భారీసంఖ్యలో వచ్చిన కదిరి అభి మానులు కార్యకర్తలు శ్రేయోభిలాషుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కదిరిబాబురావు మాట్లాడు తూ వైసీపి అధిష్ఠానం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కనిగిరి టికెట్ తనకు కేటాయిస్తామని స్పష్టంగా చెప్పడంతో గత నాలుగు సంవత్సరాలుగా వైసీపి అభివృద్ధికి విశేషకృషి చేశానని అంతే కాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో కనిగిరి మున్సిపాలిటీ సహా ఆరు మండలాల్లో వైసీపి అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నిక కావడంలో తీవ్రంగా కృషిచేశానని కనిగిరి టికెట్ అధిష్ఠానం తనకే కేటాయిస్తారని పూర్తినమ్మకం పెట్టుకుని ఉన్నానని అధిష్ఠానం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కనిగిరి టికెట్ వెనుకబడిన సామాజికవర్గాలకు చెందిన వ్యక్తికి కేటాయించాలని భావించి నియోజకవర్గ ఇంచార్జిగా డాక్టర్ దద్దాల నారాయణయాదవ్‌ను ప్రకటించారని తనకు పార్టీమారే ఆలోచనలేదని వైసీపి అధిష్ఠానం ముఖ్యమంత్రి జగన్మోహ నరెడ్డి ఆలోచించి తనకు టికెట్ కేటా యిస్తే గెలిచి చూపిద్దామని టికెట్ వస్తుందని ఆశతో ఉన్నానని రెండురో జుల క్రితం కనిగిరలో జరిగిన ఇంచార్జి దద్దాల పరిచయ కార్యక్రమంలో మాజీ మంత్రి బాలినేనిశ్రీనివాసులురెడ్డి, ప్రాం తీయ సమన్వయకర్త చెవిరెడ్డి భాస్క రరెడ్డి నారాయణయాదవ్ ను గెలిపించాలని ప్రకటిం చడంతో తనకుఆశ లేనట్లు వేచి చూద్దామని అభిమా నులకు తెలిపారు. అదేవిధంగా తనను నమ్ము కుని తనవెన్నంటి అభిమానులు కార్యకర్తలు శ్రేయోభి లాషులు అధైర్య పడవద్దని వైసీపి అధిష్ఠానం మీద తనకు పూర్తినమ్మకం ఉన్నదని భవిష్యత్ కార్యా చరణ ప్రకటించెంతవరకు అభిమా నులు వెన్నంటి ఉండాలని తనకు ఎమ్మెల్యే సీటు కంటే ఇంకా పెద్దపదవి రావొచ్చేమోనని ముఖ్య మంత్రి అధిష్ఠానం పెద్దలతో మరొకసారి మాట్లాడిన తరువాత నిర్ణయాన్ని ప్రకటిస్తానని తెలపగా పలువురు కార్య కర్తలు పార్టీ మారాలని తీవ్రఒత్తిడి చేయగా పార్టీలు మారితే విలువలు కోల్పోతామని ఏదైనా పార్టీలో ఉండి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషిచే స్తానని తనపై అభిమానంతో వచ్చిన ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భవిష్యత్ కార్యాచరణ ప్రకటించే వరకు ఎటువంటి నిర్ణయాలు తీసు కోవద్దని సూచించారు.

## జనసేన బలపడుతుందన్న ఆక్రుషతో విష ప్రచారం: నామన శివన్నారాయణ




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో నిన్న 50 ముస్లిం కుటుంబీకులు జనసేన పార్టీలో స్వచ్ఛందంగా వచ్చి చేరడం జరిగింది. ఒక వ్యక్తిని వైసిపి నిన్న సోషల్ మీడియాలో నన్ను బలవంతంగా జనసేన పార్టీలో కండువా కప్పి చేర్చుకున్నారని అతని చేత చెప్పించారు. అది వారి విజ్ఞతకే వదిలి వేస్తున్నామని షేక్ కరీముల్లా అన్నారు.జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ నిన్న జనసేన పార్టీ కార్యాలయంలో చేరికలను కొంతమంది అక్రుషతో జనసేన పార్టీ ఎక్కడ బల పడుతుందో అని ఉద్దేశ్యముతో చెత్త రాజకీయం, నీచమైన రాజకీయం చేస్తున్నారన్నారు.నిన్న జరిగిన చేరికపై వీడియో లు పెట్టి బలవంతంగా ఆహ్వానించామని చెప్పి ప్రచారం చేస్తున్నారు దీనిని బాపట్ల జనసేన నియోజకవర్గ పార్టీ ఖండిస్తుందన్నారు. స్వచ్ఛందంగా మా పార్టీ కార్యాలయానికి వచ్చి చేరే వారి ప్రతి ఒక్కరూ పేరు, ఊరు, ఫోన్ నెంబరు, వారి సంతకము తీసుకుని జాయిన్ చేసుకోవడం జరుగుతుంది. ఆ పథకాలు తీసివేస్తాం, ఈ పథకాలు తీసివేస్తాం అని భయభ్రాంతులు చేసి ఇలాంటి చెత్త వీడియోలు పెట్టే వారి అందరికీ కూడా మేము ఒకటే చెప్పదలుచుకున్నాం మీరు రేపు రాబోవు రోజుల్లో వీటి అన్నిటికీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు.

## విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: గ్రామ, వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్, విద్యుత్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం జిల్లా స్థాయి సదస్సు జరిగినది. ఈ సందర్భంగా యునియన్ రాష్ట్ర కార్యదర్శి బాల కాశి, సీవీ మంజునాథులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ, వార్డు గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చి అవినీతి రహితంగా నేరుగా, త్వరతిగతిన ప్రజలకు సేవలందాలనే గొప్ప ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల నందు19 శాఖల ఉద్యోగులను నియమించి వారి ద్వార ప్రజలకు మెరుగైనటువంటి సేవలును అందించేందుకుగాను నూతన వ్యవస్థను తీసుకు వచ్చిందని వారన్నారు. అయితే సచివాలయ ఉన్నతాధికారులు ఇందులో పనిచేస్తున్న 18 శాఖల ఉద్యోగుల పనితీరును పర్యవేక్షిస్తూ వారి సమస్యలను కూడా తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉన్నారని అయితే ఒక్క ఎనర్జీ సెక్రటరీలను విస్మరించి వారి బ్రతుకులను గాలిలో దీపాలుగా మార్చివేస్తున్నారని వారన్నారు. ఇప్పటికైనా సచివాలయ వ్యవస్థ మమ్మల్ని సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని లేదా విద్యుత్ సంస్థలోని ఉద్యోగులకు అమలు చేస్తున్న పాత సర్వీస్ రూల్స్ నే అమలు చేసి విద్యుత్ ఉద్యోగులుగా మమ్మల్ని గుర్తించాలని వారికి వివరించారు. ఈ క్రింది డిమాండ్స్‌ను ప్రభుత్వానికి తెలియపరచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఆటో వాలా బీభత్సం





కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని కందులాపురం సెంటర్‌లో ఓ ఆటో వాలా మద్యం మత్తులో బీభత్సం సృష్టించింది. అనంతపురం టు అమరావతి రోడ్డుపై మద్యం మత్తులో అతివేగంతో ఆటో ఎదురుగా వస్తున్న కారును ఢీ కొట్టి అనంతరం రోడ్డుకు పక్కనే ఆపి ఉన్నా మరో జీపును బలంగా ఆ ఆటో ఢీ కొట్టిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కంభం పట్టణంలోని అంకాలమ్మ తిప్ప సమీపంలో ఉన్నా వాటర్ ప్లాంట్‌కు చెందిన ప్రసాద్ అనే డ్రైవర్ ఆటోని తీసుకొని పట్టణంలోని పలు షాపులకు బబుల్ క్యాన్లు సరఫరా చేసి అనంతరం తిరుగు ప్రయాణంలో పూలుగా మద్యం సేవించి వెళ్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న కార్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు సైడ్ డోర్ పూర్తిగా ధ్వంసం అయింది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాద సమయంలో ఆ రహదారిపై ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదు అని స్థానిక ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదానికి ముఖ్య కారణం ఆ ఆటో డ్రైవర్ మద్యం సేవించడమే అని పోలీస్‌లు నిర్ధారించారు. ఈ సందర్భంగా కంభం ఎస్సై పులి రాజేష్ మాట్లాడుతూ నిత్యం ఎక్కడో ఒకచోట రోడ్డు ప్రమాదాలు సంభవిస్తూనే ఉన్నాయని ప్రతిరోజు న్యూస్ పేపర్లలో చూస్తూనే ఉన్నామని అయినా డ్రైవర్‌లు నిర్లక్ష్యం విడడం లేదని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటా మని ఈ సందర్భంగా ఎస్సై వాహనదారులకు హెచ్చరించారు.

## ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

- సిఐ నిమ్మగడ్డ



వేటపాలెం, మేజర్‌న్యూస్: ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని రోడ్డు ప్రమాదాల నివారణలో అందరూ భాగస్వాములు కావాలని సిఐ నిమ్మగడ్డ సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం వేటపాలెం సెంటర్‌లోఆటో డ్రైవర్లులకు, ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని సెల్ ఫోన్ మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమన్నారు. ఆటోలు నడిపేవారు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం ఎస్సై జి.సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జనసేన మండల కార్యాలయం ప్రారంభం

- జనసేన అధ్యక్షుడు జానపాటి రాజశేఖర్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో నూతనంగా జనసేనపార్టీ మండల కార్యాలయాన్ని శనివారం ఉదయం పదిగంటలకు ప్రారంభిస్తున్నట్లు మండల జనసేన అధ్యక్షుడు జానపాటి రాజశేఖర్ ఒకప్రకటనలో జనసేన టిడిపి నాయకులకు అభిమానులకు కార్యక ర్తలకు తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయం ప్రారంభానికి రాష్ట్రజనసేన నాయకులు ఆమంచి స్వాములు, జిల్లాఅధ్యక్షుడు షేక్ రియాజ్, నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు, రాష్ట్రనాయకురాలు రాయపా టి అరుణ తదితర నాయకులు వస్తున్న ట్లు కావున జనసేన నాయకులు కార్య కర్తలు, అభిమానులు, జనసైనికులు భారీగా పాల్గొని నాయకులకు స్వాగతం పలికి అనంతరం కార్యాలయం ప్రారంభం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

# రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన జగన్ రెడ్డి ఇక ఇంటికే

## - ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



సంతమాగులూరు, మేజర్ న్యూస్ : ఒక్క ఛాన్స్ అని చెప్పి రాష్ట్రాన్ని ప్రజలని అదః పాతాళానికి తొక్కిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన కల్లబొల్లి మాటలకు కాలం చెల్లిందని స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు స్థానిక పుట్టా వారి పాలెం అడ్డ రోడ్డు నందు స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అతిథి గృహంలో శుక్రవారం మండల పరిధిలోని గురిజేపల్లి చవిటి పాలెం తంగేడు మళ్లీ మిన్నికల్లు బండి వారి పాలెం గ్రామాల టిడిపి నాయకుల కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గొట్టిపాటి మాట్లాడుతూ కల్లబొల్లి మాటలతో అధికారాన్ని చేజిక్కించుకున్న జగన్ రెడ్డి వ్యవస్థల్ని నిర్వేదం చేశారని ప్రశ్నించే గొంతుకులపై ఉక్కు పాదం మోపి ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభమైన పత్రికలను కూడా వదిలి పెట్టలేదని ఇక జగన్ రెడ్డిని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే గొట్టిపాటి విమర్శించారు గడచిన ఐదు సంవత్సరాలలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత జగన్ రెడ్డికి చెందుతుందని ప్రజా కంటక పాలనకు రోజులు దగ్గర పడ్డాయని ప్రభుత్వ చర్యలను దుయ్యబట్టారు వైసీపీ పాలన అంతా అన్యాయాలు అవినీతి దుర్మార్గాలు మయంగా మారాయని ప్రభుత్వ చర్యలను ఎండగట్టారు నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల కాలంలో పేదల రక్తాన్ని పీల్చి రెండు లక్షల కోట్లు వివిధ పన్నుల రూపంలో దోచుకున్న ఘనత జగన్ రెడ్డికి చెందుతుందని విమర్శించారు టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేదలకు సంబంధించిన 120 పథకాలను రద్దుచేసి పేద ప్రజల నడ్డి విడిచిన ఘనత జగన్ రెడ్డికే చెందుతుందన్నారు బీసీ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిన ఘనత ఈ ముఖ్యమంత్రికి చెందుతుందన్నారు తాను అధికారంలోనికి రాగానే సామాజిక పింఛన్లను 3000 కు పెంచుతారని చివరి రెండు నెలల ముందు పింఛను పెంచి తనకు తాను డబ్బాలు కొట్టుకుంటున్నారని విమర్శించారు వచ్చే ఎన్నికలలో పరాభవం తప్పదని తన నీలి పత్రికలు లో ప్రచురించుకుంటూ మిగతా పత్రికలపై దాడులకు తెగబడ్డారని విమర్శించారు ఇంకా ఈ కార్యక్రమంలో సంతమాగులూరు మాజీ ఎంపీపీ అట్లా చిన్న వెంకటరెడ్డి బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు టిడిపి రాష్ట్ర కార్యదర్శి ధూపాటి ఏసోబు చేవూరి వాసు రెడ్డి ఆలూరి శ్రీనివాసరావు కంచేటి మురళి అట్లా పెద్ద వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాబోయే ఎన్నికల్లో అధికారం టీడీపీదే

- త్వరలో నియోజకవర్గస్థాయి బూత్ ఇన్చార్జిల సమావేశం
- పువ్వాడి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించేందుకు సన్నాహాలు
- పువ్వాడి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ ను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే ఉగ్ర, లోకేష్ టీం సభ్యులు

పామూరు, మేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో అధికారంలోకి రావడం తధ్యం అని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



అన్నారు. నియోజకవర్గ స్థాయిలోని 297 బూత్ ఇన్చార్జిలతో పట్టణంలో సమావేశం త్వరలో ఏర్పాటు చేసేందుకు శుక్రవారం ప్రాంగణాన్ని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు తో కలిసి ఉగ్ర, లోకేష్ టీం సభ్యులు పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు స్వర్గీయ పువ్వాడి రాధాకృష్ణ పేరుతో వారి కుటుంబ సభ్యులు అత్యాధునిక వసతులతో నెల్లూరు రోడ్డులో నిర్మించిన పువ్వాడి రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గస్థాయి బూత్ ఇన్చార్జీలు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిటీ ఇన్చార్జిలతో సమావేశం ఏర్పాటు చేసేందుకు సభ స్థల ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, పువ్వాడి రామకృష్ణ, పువ్వాడి రామారావు, సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు( బెంగళూరు), యర్రి కోటిరెడ్డి, డివి.మనోహర్, హజరత్, ఆర్‌ఆర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నుండి వైసిపిలోకి 20 కుటుంబాలు చేరిక

పంగులూరు, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై పంగులూరు కు చెందిన 20 కుటుంబాల సభ్యులు తెలుగుదేశం పార్టీ నుండి వైఎస్ఆర్సిపి లో చేరారు అద్దంకిలోని పార్టీ ఆఫీసులో. మండల ఇంచార్జ్ బెజ్జం శ్రీనివాసరెడ్డి



ఆధ్వర్యంలో హనిమిరెడ్డి సమక్షంలో ఆధ్వర్యంలో వైయస్సార్ పార్టీలో చేరారు. వారందరికీ వైయస్సార్ పార్టీ కండువాలను కప్పి హనీమిరెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.కుర్రా సుబ్బారావు,పఠాన్ జాన్ ఖాన్,పఠాన్ అబ్దుల్లా రఫీ,పంది రాజు,పఠాన్ సుభాని,షేక్ భాషా, పారుమంచి కోటయ్య లు పార్టీ లో చేరారు. వచ్చే ఎన్నికల్లో అద్దంకి ఎమ్మెల్యేగా హనీమిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని నూతనంగా పార్టీలో చేరిన నాయకులు అన్నారు ఈ సందర్భంగా అద్దంకి ఇంచార్జ్ హనిమిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై మరలా ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించేందుకు పార్టీలోకి వస్తున్నారు అన్నారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో తనను



గెలిపించి అద్దంకిలో వైఎస్ఆర్సిపి జెండాను ఎగరవేసేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుని లా పని చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తగు న్యాయం చేస్తానని హనిమిరెడ్డి హామీ ఇచ్చారు. ముప్పనేని శ్రీనివాసరావు,రాయని శ్రీనివాసరావు,బాచిన ఆంజనేయులు,రావూరి శ్రీనివాసరావు, నాగబోయిన తిరుపతయ్య,బాచిన వినయ్, జాను,షేక్ రఫీ,ఏలియ్య,నన్నవరపు కోటయ్య, షేక్ భాషా , బాచిన రాఘవ తదితరులు ఉన్నారు.

# సీఎంను కలసిన బూచేపల్లి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం ఒంగోలులో పర్యటించారు. హెలిప్యాడ్ వద్ద ముఖ్య మంత్రిని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకా యమ్మ, దర్శి మాజీ ఎమెల్యే, నియోజకవర్గం ఇంచార్జ్ శివ ప్రసాద్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. సియంకి పుష్ప గుచ్చం అందచేసి శాలువాతో సన్మానించారు.

# వైసిపిని వీడి టిడిపిలో చేరిన 30 కుటుంబాలు

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : మండలంలోని సజ్జాపురం గ్రామానికి చెందిన ఎస్టి కాలనీకి చెందిన 20 కుటుంబాలు బీసీ యాదవ సామాజిక



వర్గానికి చెందిన 10 కుటుంబాలు స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక పుట్ట వారి పాలెం అడ్డ రోడ్డు నందు గల గొట్టిపాటి అతిథి గృహంలో ఆయన సమక్షంలో వైసీపీని వీడి టిడిపిలో చేరాయి ఈ సందర్భంగా టిడిపిలో చేరిన నాయకులు మాట్లాడుతూ రాను న్న ఎన్నికలలో ఎమ్మెల్యే గొట్టిపాటి సారధ్యంలో టిడిపి గెలుపునకు కృషి చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కంచేటి మురళి అట్లా చిన్న వెంకటరెడ్డి తేలప్రోలు రమేష్ బాబు పాల్గొన్నారు

# నగర పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తా : చైర్మన్ పిచ్చయ్య

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నగర పంచాయతీ అభివృద్ధి కి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. నగర పంచాయతీలోని 3వ వార్డు సందువారిపాలెంలో 12 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఈ శ్రీనివాస్, కౌన్సిలర్లు ఇత్తడి సునీత దినకర్, రంగా, మాజీ ఉప సర్పంచ్ సందు వెలుగొండయ్య, నాయకులు సందు రామయ్య, చిమ్మా ఆదినారాయణ, అంజి నాయుడు తదితరులు

# ఇంటింటికి జనసేన

## - కార్యక్రమాన్ని ప్రారంభించిన ఇమ్మడి కాశీనాథ్



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణం నందు శుక్రవారం'ఇంటింటికి జనసేన" కార్యక్రమాన్ని మొదటి రోజు శ్రీకారం చుట్టిన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.వి.సురేష్, తోట కాశీరావు, మట్టం శ్రీనివాసులు, బెల్లంకొండ రామక్రిష్ణ, చలపతి, సాయి, ఆదిత్య, షఫీ, తోట కోటేశ్వరరావు, పిచ్చయ్య మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎంను కలిసిన యంపిపి, జడ్పిటీసి



కనిగిరి, మేజర్‌న్యూస్: పేదల ఇంటి స్థలాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు వచ్చిన సీఎం వై.యస్.జగన్ మోహన్ రెడ్డిని హెలిప్యాడ్ వద్ద జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి, యంపిపి దంతులూరి ప్రకాశంలు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. వారి వెంట వైసీపి నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, సంగటి మహేంద్ర రెడ్డి, కుమ్మరి కుంట రవి, ఉడుముల మధు తదితరులు ఉన్నారు.

## సీఎం సభకు తరలిన వైసిపి శ్రేణులు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి శుక్రవారం ఒంగోలులో నిర్వహించిన పేదల పట్టాల పంపిణీ కార్యక్రమంకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈ పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు. రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండేపి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు పిలుపుమేరకు జరుగుమల్లి మండలంలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి సీఎం సభకు స్వయం సహాయక సభ్యులు, వైసీపీ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలి వెళ్ళినట్టు మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు. సీఎం జిందాబాద్ సీఎం జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ ఒంగోలుకి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి సర్పంచ్ పున్నారావు, మండల వైసిపి ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని రాగముక్కపల్లి గ్రామానికి చెందిన పైడిపోగు దానియేలు ఇండ్ల చెరువు గ్రామానికి చెందిన బొమ్మలాపురం రమణ అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందారు. ఆరవల్లిపాడు గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకులు వీరపునేని వెంకన్న చౌదరి రెండు మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఒక్కొక్కరికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. రాబోవు రోజుల్లో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగమనేని హనుమంతు దుగ్గెంపూడి కోటేశ్వరరావు, బోయపాటి సుబ్బయ్య, అనంతరాములు, పులిమి శివ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకంలోని ప్రధానమైన నాలుగు రోడ్ల కూడలిలో నిత్యం వాహ నాల రాకపోకలు రద్దీ కావడంతో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రత్యేకంగా స్థానిక ఎస్సై సాంబశివయ్య తన సిబ్బందితో వాహన చోదకులను నిలిపి వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను తనిఖీ చేసి డ్రైవింగ్ లైసెన్స్, ఆర్.సి. ఇన్సూరెన్స్ తదితర పత్రాలు లేని వాహనాల చోదకులకు అక్కడికక్కడే చలాన కట్టే విధంగా జరిమానాలను విధిస్తూ మార్కాపురం విను కొండ ఎర్రగొండపాలెం రహదారుల్లో తనిఖీలు ము మ్మరం చేసి వాహనదారులకు సూచనలు ఇచ్చారు. ఈ సం దర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహ నాలు నడిపిన మద్యం సేవించి నడిపిన చట్టపరం గా కఠిన చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు చేసి కోర్టుకు పంపిస్తామని. వాహన చోదకులను హెచ్చరి ంచారు.

# వైయస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి నాగార్జున



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రుద్రవరం గ్రామంలో వైసిపి పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ మేరుగు నాగార్జున గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రుద్రవరం సర్పంచ్. ఓరుగంటి. బలరామరెడ్డి అధ్యక్షత వహించారు. రాజన్న స్ఫూర్తితో సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మంత్రి నాగార్జున ఈ సందర్భంగా వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో నాలుగున్నర సంవత్సరాల కాలంలో సంక్షేమ పథకాల కింద పార్టీలకతీతంగా లబ్ధిదారులకు 2 లక్షల 55 వేల కోట్ల రూపాయలు మేరకు బటన్ నొక్కి పరోక్షంగా వారి ఖాతాలలో నగదు బదిలీ చేశారన్నారు. ఎన్నికల ముందు ప్రకటించిన హామీలలో 99 శాతం మేరకు జగన్మోహన్ రెడ్డి అమలు పరిచారని రాబోవు ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని ఆదరించాలని మంత్రి నాగార్జున కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దుంపా రవణమ్మ, మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచి రెడ్డి, సొసైటీ అధ్యక్షులు దుంపా ఎల్లముందారెడ్డి, జి.ఓబుల్ రెడ్డి, సర్పంచులు ఓ.బలరామిరెడ్డి, దర్శి నాగమణి, మాజీ సర్పంచ్ ఎల్లముందారెడ్డి, వైసీపీ నాయకులు కత్తినేని శ్రీనివాస్ రెడ్డి, రావూరి జనార్దన్ రెడ్డి, సుబ్బారావు రెడ్డి, సురేందర్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఎం.పవన్ కుమార్ రెడ్డి, ఎం.కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మండల ఉపాధ్యక్షులుగా దుంప నియామకం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల ఉపాధ్యక్షులుగా నియమకమైన జరుగుమల్లి గ్రామానికి చెందిన దుంప అనిల్ కుమార్ రెడ్డినీ మండల ఉపాధ్యక్షులుగా నియమించినట్లు మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడ్డ మండల ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తనకు పదవులు ముఖ్యం కాదని పార్టీ కోసం కష్టపడి పని చేయాలని పార్టీని గెలిపించుకునేందుకు కృషి చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పార్టీ కోసం కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్తగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పంపిన మన మంత్రివర్యులు కొండేపి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్తగా ఆదిమూలపు సురేష్ బాబును గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలే పేద ప్రజలకు వరమని ఆ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తనకు పదవికి సహకరించిన రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబుకు రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కొండేపి నియోజకవర్గంకు వచ్చి రెండు నెలల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## నిమ్మ తోటలను పరిశీలన



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పళ్ల పాడు గ్రామంలో నిమ్మతోటలు మరియు కూరగాయల తోటలను శుక్రవారం మండల ఉద్యానశాఖాధికారి ఎమ్.అంజలి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కువగా ఆకుముడత, కాయరంగు, కొమ్మ ఎండు తెగులను, నిమ్మ తోటలో ఎక్కువగా ఆకు మడత, కాయ మంగు మరియు కొమ్మ ఎండు తెగులను గమనించడం జరిగిందని, ఆకు మడత ఆశించిన ఆకుపై వంకరటింకరగా ఏర్పడి ఉత్పత్తి ఎక్కువగా ఆశించి ఆకు రాలిపోవడం జరుగుతుందని అని తెలిపారు. ఈ పురుగును గమనించిన వెంటనే వేపనూనె 10,000 పి.పి.యం. 5 మిల్లీ లీటర్లు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని,ఎండు తెగుల నివారణకు బ్లైటాక్స్ 3గ్రా లేదా రెడొమల్ గోల్డ్ 1.5 గ్రా లీటరు నీటికి కలిపి మొక్కల మొదలు తడిచే విధంగా 15 రోజుల ఒకసారి పిచికారి చేయాలని సూచించారు. మంగు నివారణను ప్రొపారిసైకి ఫెనార్విన్ గోళకాయల దశలో ఒకసారి మరియు 20 రోజుల తరువాత రెండవసారి పిచికారి చేయాలని సూచించారు. అలాగే వంగలో కాయలతొలుచల పురుగు గమనించడం జరిగిందని, కాయతొలుచు నివారింకు పురుగు ఆశించిన కాయలను, కొమ్మలను తుంచి వేయాలని, ఎకరాకు 10 లింగాకర్షక బుట్టలు పెట్టాలని,పురుగు నివారణకు వేపనూనె క.మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, ఉత్పత్తి ఎక్కువగా ఉన్నప్పుడు క్లోరాంట్రానిలిప్రోల్ 0.3-0.4 మి.లీ, లేదా ఇమరామెక్టిన్ బెంజోయేట్ 0.4గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు డి.శారద, రైతులు పాల్గొన్నారు.

## నిషేధిత వస్తువులు అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నిషేధిత వస్తువులు అక్రమ రవాణా చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అక్రమ రవాణా దారులను దిగువ మెట్ట అటవీశాఖ డిప్యూటీ రేంజి అధికారి డీ.వంశీకృష్ణ హెచ్చరించారు. డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ గిద్దలూరు వారి ఆదేశాల మేరకు, గుండ్లకమ్మ అటవీ రేంజి అధికారి సూచనల మేరకు వాహనాలు తనిఖీ చేయుటలో భాగంగా అటవీశాఖలో మెటల్ డిటెక్టర్ ను ఉపయోగించి వాహనాలు తనిఖీ చేపట్టామని డిప్యూటీ రేంజి అధికారి డీ.వంశీకృష్ణ తెలిపారు. నిషేధిత వస్తువులను అరికట్టుటలో భాగంగా మెటల్ డిటెక్టర్‌ను ఉపయోగించి వాహనాలు తనిఖీ చేసి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది అటవీశాఖ అన్నారు. దిగువ మెట్ట అటవీశాఖ తనిఖీ కేంద్రం వద్ద ఎన్నికల దృష్ట్యా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. అటవీశాఖ సంబంధించిన ఎర్రచందనం, గంజాయి రవాణా పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. డబ్బులు తరలించే వారు తగిన రసీదులు పెట్టుకోవలన్నారు. అలా కాకుండా పెద్ద ఎత్తున నగదు తరలిస్తూ పట్టుబడితే ఆ నగదును సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఆయన వెంట అటవీశాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వ ర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, బంగ్లా రోడ్డు, బలిజ పాలెం అద్దంకి నందు తేదీ: 27-02-2024 (మంగళ వా రం)ఉ.09గం మెగా జాబ్ మేళ నిర్వహించటం జరుగుతుందని తెలియజేశారు. ఈ జాబ్ మేలా కు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి తమ్మాజి రావు, అనేశ్ పాల్గొన్నారు.అద్దంకి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు సుమారు 25 పైగా కంపెనీ లతో ఉదయం 09:00 గంటల నుండి జాబ్ మేళా 2500 పైగా ఖాళీలతో మెగా జాబ్ మేళ నిర్వహించ టం జరుగుతుంది. ఈ జాబ్ మేళా నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అగ్రగామిగా ఉన్న ప్రైవేట్ కంపెనీల వివిధ రకాల కొలువులకు ఇంటర్వ్యూ నిర్వహించి అభ్యర్థులను నేరుగా ఎంపిక చేస్తారని, ఉద్యోగ అవకాశములు కలిగిన కంపెనీ ప్రతినిధులు కూడా సంప్రదించమని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఈ.తమ్మాజీ రావు తెలిపారు. అర్హత మరియు ఆసక్తి కలిగిన అభ్యర్థులు స్కిల్ యూనివర్స్. ఏపీ ఎస్ ఎస్ బి సి. ఇన్ వెబ్ పోర్టల్ నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరములకు 9542970871, 99669 19485. టో ల్ ఫ్రీ నంబర్: 9988853335 నంబర్లను సంప్రదించగలరు.

## సీఎంను కలిసిన దద్దాల



కనిగిరి, మేజర్‌న్యూస్: పేదల ఇంటి స్థలాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డిని కనిగిరి వైసీపి ఇంచార్జి దద్దాల నారాయణ హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికి పుష్ప గుచ్చం అందజేశారు.

## ముఖ్యమంత్రిని కలిసిన జంకె వెంకటరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఒంగోలులోని ఇళ్ల పట్టాల కార్యక్రమం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఏపీఐఐసీ చైర్మన్, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలవాతో సత్కరించారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే అన్నా రాంబాబు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఒంగోలులోని ఇళ్ల పట్టాల కార్యక్రమం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మార్కాపురం సమన్వయకర్త, గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## పొదుపు ఖాతాలపై అవగాహన

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఇంటింటా పొదుపు పంట 3.0 క్యాంప్‌లో భాగంగా శుక్రవారం ఉదయం మన చీమకుర్తి ఉప తపాలా కార్యాలయంలో చీమకురి, సంతనుతలపాడు తపాలా సిబ్బందికి ప్రకాశం డివిజన్ సీనియర్ సూపరింటెండెట్ మల్లాది హరి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా తపాలా శాఖలోని పొదుపు ఖాతాల గురించి అందరికీ వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సాధించాల్సిన లక్ష్యాల గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు వెస్ట్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, చీమకుర్తి సబ్ పోస్ట్ మాస్టర్ కాలే రామారావు, వాసు బాబు, సతీష్, మస్తాన్ వలీ (గాంధీ) సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా కృష్ణ చైతన్య జన్మదిన వేడుకలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య జన్మదిన వేడుకలు శుక్రవారం మార్కాపురంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మార్కాపురం జవహర్ నగర్ లోని ఎమ్మెల్యే అన్నా నివాసంలో కుటుంబ సభ్యులు, మిత్రులు, పలువురు నాయకులతో కలిసి ప్రత్యేకంగా తయారు చేసిన భారీ కేక్‌ను కృష్ణ చైతన్య కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పలువురు నాయకులు చైతన్యని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మార్కాపురంలోని కిట్స్ కళాశాలలో విద్యార్థులు, కళాశాల సిబ్బంది ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.





## వెంకటయ్యకు కమిటీ సభ్యులు సన్మానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని యోగా గురువు బివి నారాయణరెడ్డి, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గిద్దలూరులోని విట్టా సుబ్బారత్నం కళ్యాణ మండపంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో స్వాతంత్ర ఉద్యమకారులు నరసింహారెడ్డిని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎన్జీవోస్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పాల్గొని పలువురికి సత్కారం సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు వేణుగోపాలస్వామి చైర్మన్ ఒబిలిబోయిన వెంకటయ్యని ముఖ్య అతిథులు, కమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించి నరసింహారెడ్డి చిత్రపటమును అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పలు సంఘ నాయకులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమంలో విజయవంతం చేశారు.



## ఫ్లోరోసిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దంతెర పల్లె గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు, గ్రామ ప్రజలకు ఫ్లోరోసిస్ వ్యాధిపై సీనియర్ మెడికల్ ఆఫీసర్ సంజీవ్ రావు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ షేక్ సుమయ ఆధ్వర్యంలో జిల్లా ఫ్లోరోసిస్ అధికారి డాక్టర్ అనిల్ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లడుతూ మనం తాగేనీరు, తీసుకొనే ఆహర పదార్థాల్లో ఫ్లోరైడ్ 1.5 శాతం అధికంగా ఉన్నందున ఈ వ్యాధి బారినపడుతున్నామన్నారు. ఈ వ్యాధి సోకినవారికి దంత, ఎముకల సంబంధిత లక్షణాలు అధికంగా ఉంటాయని, ముఖ్యాంగా ఎముకల్లోని గుజ్జపోయి గుల్లగా మారిపోతాయన్నారు. అందుకే చిన్న చిన్న దెబ్బలు తగిలినా ఎముకులు విరిగి పోవడం జరుగుతుందన్నారు. దీని నివారణకు కాల్షియం అధికంగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపి హెచ్ఈఓ జి.బాదరయ్య, ఎంపిహెచ్ఎస్ మెయిల్ ఆర్.వెంకటేశ్వర్లు, ఎంపిహెచ్ఎస్ ఫిమేల్ లక్ష్మీదేవి, ఆశలు, ఏఎన్ఎంలు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అంకురార్పణతో మొదలైన శ్రీవేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు





తర్లుపాడు, మేజర్‌న్యూస్: గ్రామంలో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం మొదలు అయ్యాయి అని ఈఓ ఈదుల చెన్నకేశవ రెడ్డి ఆలయ ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కర రావు తెలియజేశారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా అంకురార్పణ, విశ్వక్షేణ పూజ, పుణ్యాహ వాచనం, నవధాన్యములను అంకురింపచేయుట, గరుడ పూజ, జయకేతనం ఎగురవేయుట కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు రమణాచార్యులు, యాజ్ఞీకులు భార్గవరామాచార్యులు, వంశీకృష్ణాచార్యులు, రమణయ్య, ఈఓ ఈదుల చెన్నకేశవ రెడ్డి పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉభయదాతలుగా ఆలయ అనువంశిక ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కర రావు, ధర్మపత్ని శేషుకుమారి, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. కొత్తేరువ రామకృష్ణ రెడ్డి, కాశిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి లు ధ్వజపటాన్ని ఎగురవేసినారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి సత్యనారాయణ, దోగిపర్తి మల్లికార్జున రావు, కోలగట్ల భాస్కర రెడ్డి, భవనం రామకృష్ణారెడ్డి, కోలగట్ల కృష్ణారెడ్డి, కుందూరు చిన్న కాశిరెడ్డి, పల్లపోతు ప్రసన్నాంజనేయులు, హిమరాధిక దంపతులు, కోలగట్ల నారాయణరెడ్డి సూరె సువర్ణ, పోలేపల్లి లక్ష్మి, భారతి శకుంతల, సుప్రజ, నక్క సరస్వతి, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు లైఫ్ జాకెట్లు పంపిణీ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పుల్లరి పాలెం పంచాయితీ పరిధిలోని రామచంద్రపురం విలేజ్ మత్స్యకారులకు 75శాతం సబ్సిడీతో ఫిషరీస్ డిపార్ట్మెంట్ వారు లైఫ్ జాకెట్లను మంజూరు చేయగా వేటపాలెం మండలం ఎంపీడీవో గారు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్, మత్స్యకారులు పాల్గొన్నారు.



## వాలంటరీలకు కమీషనర్ ముఖాముఖి

చీరాల, మేజర్ న్యూస్: కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలో ఖాళీగా ఉన్న వాలంటరీల పోస్టులకు ముఖాముఖి నిర్వహించినట్లు కమీషనర్ విజయ సారధి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆన్‌లైన్‌లో వాలంటరీల ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మున్సిపల్ కమీషనర్ విజయ సార్ధధి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ విజయసారధి మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో 10 వాలంటరీల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆన్‌లైన్‌లో 28 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోగా 17 మంది ముఖాముఖికి హాజరైనట్లు తెలిపారు. ముఖాముఖి నిర్వహించిన అభ్యర్థులకు ప్రాధాన్యతా క్రమంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక చేస్తామని కమీషనర్ వెల్లడించారు.



## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు మార్చి మూడో తేదీన ఆదివారం రోజున కార్యక్రమం చేపడుతున్నట్టు జరుగుమల్లి ప్రాథమిక వైద్యాధికారిణి కావ్య తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియోపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి కావ్య మాట్లాడుతూ మార్చి 3వ తేదీన నిర్వహించబోయే పల్స్ పోలియో కార్యక్రమంపై సబ్ సెంటర్ పరిధిలో ఆరోగ్య ఆశ కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ పల్స్ పోయే కార్యక్రమంపై నిర్లక్ష్య వహించే చర్యలు తప్పవన్నారు. రెండు చెక్కులు వేయటం వల్ల వాటి వల్ల ఉపయోగాలు గురించి గ్రామాల్లో ఉన్న ప్రజలకు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ఉత్తమ వాలంటీర్లుగా భాగ్యలక్ష్మి, బ్రహ్మారెడ్డి

పొదిలి,మేజర్‌న్యూస్ : పొదిలి మండలం సూదనగుంట సచివాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న వాలంటీర్ భాగ్యలక్ష్మి, కొనకనమిట్ల మండలం నాగంపల్లి సచివాలయం పరిధిలోని వింజవర్తిపాడు గ్రామంలో వాలంటీర్‌గా విధుల్లో ఉన్న కోటపాటి బ్రహ్మారెడ్డిలు ఉత్తమ వాలంటీర్లుగా ఎంపికయ్యారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలను ప్రభుత్వానికి దగ్గర చేసే సంక్షేమ పథకాలను అమలు చేయటంలో కీలక పాత్ర పోషిస్తున్న వాలంటీర్లను ఉత్తమ పురస్కారాలతో గౌర విస్తుంది. ఈక్రమంలో వీరిని ఉత్తమ సేవలకు గుర్తింపుగా రెండు అవార్డులతో సత్కరిస్తుంది. నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను సేవా వజ్రతో గుర్తింపు వచ్చింది. లబ్దిదారులకు సంతృప్తికరమైన సేవలను అందించినందుకు గాను, మండలస్థాయి టెస్టిమోనియల్స్ అవార్డుకు ఎంపికయ్యారు. ఒకేసారి వీరిద్దరికి రెండు అవార్డులతో సత్కారం జరగనుంది. ఒంగోలులో జరగబోయే కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా వీరు అవార్డులు, నగదు బహుమతులు అందుకోనున్నారు. వీరిని ఆయా సచివాలయంల పరిధిలోని అధికారులు, సిబ్బంది, తోటి వాలంటీర్లు అభినందించారు.





## కెఎంపి పరీక్షలో రాష్ట్ర స్థాయిలో హర్షిత్ విశ్వేశ్వర్ ప్రతిభ

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువ్వాలపాడు గ్రామంలో గల జవహర్ నవోదయ -2విద్యార్థి గొడవర్తి హర్షిత్ విశ్వేశ్వర్ (10వ తరగతి) కేంద్ర ప్రభుత్వ సంస్థ నిర్వహించిన కెఎంపి పరీక్షలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించాడని నవోదయ ప్రిన్సిపాల్ జివి ప్రసన్న కుమార్ తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహం విద్యార్థి మేధస్సుల మేలుకలయిక ఇంతటి గౌరవాన్ని తీసుకు వచ్చాయని ఇంతటి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన విద్యార్థి హర్షిత్ విశ్వేశ్వర్‌ను ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.



## సీఎంను కలిసిన ఎమ్మెల్యే కె.పి నాగార్జున రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఒంగోలులో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఒంగోలుకి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మార్కాపురం నియోజకవర్గం శాసనసభ్యులు, గిద్దలూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కెపి నాగార్జున రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు.



## విద్యుదాఘాతానికి వ్యక్తి మృతి

కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని ఎర్రబాలెం గ్రామంలో శుక్రవారం విషాదం చోటుచేసుకుంది. నూతన విద్యుత్ స్తంభాలను నిర్మిస్తుండగా విద్యుత్ షాక్‌కు గురైన వెంకటేశ్వర్లు (35) అనే వ్యక్తి సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. మృతుడు చిన్నకంభం గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీస్‌లు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ముతుడికి భార్య ముగ్గురు సంతానం ఉన్నట్టు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా సంతు గాడ్గే బాబా మహరాజ్ జయంతి వేడుకలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: సంతు గాడ్గే బాబా మహారాజ్ 148వ జయంతి సందర్భంగా మార్కాపురంలో రజక సోదరులు అందరూ కలిసి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి తిరుపతయ్య మాట్లాడుతూ ప్రధానమంత్రి ప్రవేశపెట్టినటువంటి స్వచ్ఛభారత్ పథకంకి ప్రేరణా అని పలుమార్లు చెప్పారు. బాబా సంఘసంస్కరణ ఆధ్యాత్మిక చైతన్యం స్వచ్ఛత ఉద్యమం కుల నిర్మూలన విద్యాదానం ఉద్యమం పరిశుభ్రత అంటరానితనం నిర్మూలన కార్యక్రమాలు ఉద్యమంగా తీసుకున్నారు. సాంఘిక సమస్యల గురించి ప్రజల్లో చైతన్యం కలిగించడం నాణ్యమైన విద్య, రోగులకు వైద్యం, తలదాచుకునేందుకు



నివాసం, జంతువులకు రక్షణ నిరుద్యోగులకు ఉపాధి, నిస్సహాయులకు ఆలంబనం, పేద యువతి యువకులకు వివాహం జరగాలని ఆశించి అందుకోసం జీవితాంతం కుచేశారు భక్తులను ప్రోత్సహించి వారి విరాళాలతో మహారాష్ట్ర వ్యాప్తంగా 150 పాఠశాలలు, ధర్మశాలలు శరణాయాలు, గోశాలలు, ఆసుపత్రులు, విద్యార్థినుల వసతి గృహాలు నిర్మించారు. వందలాది సేవా సంస్థలను ట్రస్టును నిర్మించి బాబా తన కుటుంబ సభ్యులను కాకుండ ఆ ట్రస్టుల్లో పదవులు తన సహచరుని ఎంపిక చేసి నియమించడం విశేషం. చీమల దండు అనే ఒక దళాన్ని ఏర్పాటు చేసి ఎక్కడ స్వచ్ఛత ఉంటుందో అక్కడ పరమాత్మ ఉంటాడు అనే గాడ్గే బాబా ప్రబోధించారు. గంగానది పూర్తి పరిశుభ్రత దాని కాలుష్య రహిత నదిగా చూడాలని అది ఆయన కల అని వివిధ సందర్భాల్లో తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఈయన శిష్యుడే తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజా శ్రీకాంత్ కోటపాటి, సురభి లక్ష్మయ్య, కనిగిరి బాల వెంకటరమణ, టీవీ కాశయ్య, రాచకొండ వెంకటేశ్వర్లు, పోలిశెట్టి నాగార్జున, కనిగిరి పవన్, కంచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కందుల నారాయణరెడ్డి మార్కాపురం టిడిపి అభ్యర్థి

పొదిలి,మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థి ముమ్మాటికీ కందుల నారాయణరెడ్డే అని టి ఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గౌస్ చెప్పారు. వైసీపీ మైండ్ గేమ్‌లో బాగంగా టిడిపి అభ్యర్థి చింతల చెరువు సత్యనారాయణరెడ్డి అని కొన్ని ఫోన్స్ వచ్చినట్లు చెబుతున్నారన్నారు. ఇది మొత్తం ఫేక వ్యవహారమన్నారు. కందుల నారాయణరెడ్డి అభ్యర్థి కాకుండా ఉంటే, టిడిపి తరుపున ఎవరు నిలబెట్టిని ఓటమి ఖాయమన్నారు. మార్కాపురం జిల్లా కావాలన్నా, వెలుగొండ జలాలు పొదిలి మండలానికి రావాలన్నా కందుల ఎమ్మెల్యేగా గెలిస్తేనే సాధ్యం అవుతుందన్నారు. కందుల అంటే మార్కాపురం టిడిపి, మార్కాపురం టిడిపి అంటే కందుల అని చెప్పారు. రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటంతో పాటు, మార్కాపురానికి 20వేల మెజారిటీలో కందుల నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందుతారని ఆయన ఘంటా పథంగా చెప్పారు.



## జోనల్ ఇన్‌చార్జ్‌గా వాకా వెంకటరెడ్డి

పొదిలి,మేజర్‌న్యూస్ : వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ రాజ్ వింగ్ రాష్ట్ర కమిటీలో జిల్లా జోనల్ ఇన్‌చార్జ్‌గా మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి నియమితులయ్యారు. జిల్లా ఎంపిపిల సంఘం అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. తనకు ఇచ్చిన పదవికి తగు న్యాయం చేస్తానని, పదవి రావటానికి సహకరించిన అందరికి వెంకటరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## కంకణాల గృహాన్ని సందర్శించిన అన్నా రాంబాబు

పొదిలి,మేజర్‌న్యూస్ : మార్కాపురం వైసీపీ అభ్యర్థి, గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు, బుధవారం విశ్వనాధపురంలోని కాలేజీ రోడ్డులో శివాలయం మాజీ చైర్మన్, కాంట్రాక్టర్ కంకణాల రమేష్‌గృహాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యుల వివరాలను అన్నా రాంబాబు అడిగి తెలుసుకున్నారు. రాంబాబు తమ ఇంటిని సందర్శించటం ఆనందంగా ఉందని, ఆయన గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని రమేష్ చేప్పారు.



# బాలుర గురుకుల పాఠశాల 15వ వార్షికోత్సవ వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం నందు మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల యందలి 10వ తరగతి విద్యార్థులకు వచ్చే నెల 18వ తారీఖున జరగబోయేటువంటి పరీక్షలకు ఏ విధంగా సంసిద్ధంకావాలని ముందస్తుగా శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించడంతో పాటు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనారాయణస్వామి మాట్లాడుతూ పిల్లలకు క్రమశిక్షణ పట్టుదల ఉంటే విజయాన్ని చేరుకోవడం చాలా సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సి.ఎస్.సి సూపరింటెండెంట్ పీవీపీ అంజనీ కుమారి మాట్లాడుతూ విద్యార్థుల్ని ఉపాధ్యాయులు శిల్పి చెక్కిన శిల్పాలుగా తయారు చేస్తున్నారు. ఉపాధ్యాయుల పరిరక్షణలో విద్యార్థులు కృషి పట్టుదలతో విజయాన్ని అందిపుచ్చుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత భారతదేశ దశ,దిశ నేటి విద్యార్థులే వాళ్ళు అబ్దుల్ కలాం, స్వామి వివేకానంద, సావిత్రిబాయి పూలే, మహాత్మ జ్యోతిబాయ్ పూలే వీరిని ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సంగీతము నిత్యము సాహిత్య రంగాల నందు తమ ప్రతిభను కనబరిచి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యపాత్ర పోషించిన టీచర్, నాన్ టీచింగ్ టీచర్ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, స్కూల్ యాజమాన్యానికి ప్రిన్సిపాల్ సి.నారాయణస్వామి కృతజ్ఞత అభినందనలు తెలియజేయడం జరిగింది.

## గౌసియా నివాసంలో అన్నా రాంబాబు

పొదిలి,మేజర్‌న్యూస్ : మార్కాపురం వైసీపీ అభ్యర్థి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, గురువారం పట్టణంలోని మాజీ ఎంపిటీసీ గౌసియా బేగం గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నాయబ్, బేగం దంపతులు అన్నా రాంబాబును, శాలువా, పూలమాలతో సత్కరించారు.



# ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి భారతరత్న ఇవ్వాలి

**- ఏపీ స్టేట్ టూరిజం శాఖ డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని దాతల సహకారంతో విట్టా శుబ్బరత్నం కళ్యాణ మండపం నందు బేస్తవారం రాత్రి జరిగిన ప్రథమ స్వాతంత్ర సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి భారత జాతి కోసం అమరత్వం చెందిన రోజు ఫిబ్రవరి 22 వర్ధంతిని వైభవంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు



ఆధ్వర్యంలో వైభవంగా ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు విశ్రాంత లెక్చరర్ గొటికె రవీంద్రారెడ్డి అధ్యక్షతన సభా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ టూరిజం శాఖ రాష్ట్ర డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మొట్టమొదటి స్వాతంత్ర సమరయోధులు వీర సింహం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటిష్ సామ్రాజ్య వాదుల ఖబంద హస్తాల నుండి భారతదేశాన్ని విముక్తి చేసేందుకు జరిగిన పోరాటంలో రాయలసీమకు జరిగిన తీవ్ర అన్యాయాలపై కన్నెర చేసిన యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సొంత సైన్యాన్ని కూడగట్టుకొని బ్రిటీష్ వారిపై విరుచుకుపడి తుదకు ఉరికొయ్యను ముద్దాడిన భారత ముద్దుబిడ్డ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి లాంటి త్యాగ పురుషులను గిద్దలూరులో బియస్ నారాయణరెడ్డి ద్వారా గుర్తు చేసుకోవడం ఆనందంగా గర్వంగా ఉందన్నారు. చిన్నారులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ధైర్య సాహసాలకు సంబంధించిన పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి సభను అలరించారు సభలో కూర్చున్న అందరూ కూడా చిన్నారులను పొగడ్తలతో ముంచెత్తారు. పాల్గొన్న వారికి దాతల సహకారంతో అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ ధ్యాన మందిరం అధ్యక్షులు పూనూరు హనుమంత రెడ్డి, మాగులూరి శ్రీకాంత్, డాక్టర్ చక్రవర్తి, రెడ్డి మల్లారెడ్డి, విశ్రాంత ఆర్మీ కెప్టెన్ గురువు రెడ్డి, అంకన్న ,కవి చదువుల వాడ, మహబూబ్ పీరా, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# బయటికి వెళ్ళిన ఖైదీలు సత్ప్రవర్తనతో ఉండాలి

**- ప్రముఖ సంఘ సేవకులు జీవి రత్నం**

దర్శి, మేజర్‌న్యూస్: ఖైదీలు జైలు నుండి బయటకు వెళ్లిన తర్వాత రాగ ద్వేషాలు, గొడవలు వదలి సమాజంలోని ప్రజలందరితో కలసి మెలిసి ఉండాలని ప్రముఖ సంఘ సేవకులు జి.వి. రత్నం కోరారు. దర్శి సబ్ జైల్లో ఖైదీల మానసిక వికాస్ సెంటర్ సబ్ జైల్ సూపర్ డెంట్ వెంకటరమణ ఆధ్వర్యంలో ఖైదీలు సబ్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నటువంటి వ్యక్తులు మానసిక ఆరోగ్య శారీరక దృక్పథంతో పాటు శిక్ష అనుభవిస్తున్న సమయంలో సమాజం మేలు కోసం ఎలా మెలగాలి ఖైదీల మానసిక వికాసం కోసం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖసంఘ సేవకులు జీ.వి రత్నం మాట్లాడుతూ ఆత్మీయంగా దైవికంగా శాంతియుతంగా ప్రేమ దయతో సమాజంలో కక్ష కార్పన్యాలు కోపతాపాలకు, కొట్లాటలకు గొడవలకు, భూమి తగాదులకు, సమాజంలో చట్టాలను అవగాహన చేసుకుని దూరంగా ఉండి సమాజాన్ని చైతన్యవంతులై జైలునుండి బయటకు వెళ్లిన తర్వాత సమాజంలో సత్ప్రవర్తంతో మెలగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, పిడిసిసి బ్యాంక్ డైరెక్టర్, అన్నవరపు వెంకటేశ్వరరావు, రాష్ట్ర దళిత సేన దర్శినియోజకవర్గ అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్ కుమార్, రావినూతల వెంకటయ్య, ఖైదీలు పాల్గొన్నారు.



## వేముల టిడిపి విద్యుత్ ప్రభ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వేముల గ్రామ టిడిపి ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభ ను ఎర్పాటు చేశారు. పల్నాడు జిల్లా నూజెండ్ల మండలంలో రవ్వరం గ్రామంలో కొండ గురునాథం స్వామి తిరునాళ్ల మహెూత్సవం శనివారం జరగనుంది. అందులో భాగంగా వేముల టిడిపి ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభ ను ఎర్పాటు చేశారు. గ్రామంలో శుక్రవారం ప్రభను ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పలు గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్ల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః 2024-25 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న, బలహీన వర్గాల పిల్లలకు నివాస సమీప ప్రాంతంలోని పాఠశాలల్లో 1వ తరగతిలో 25 శాతం సీట్లు కేటాయించినట్లు మండల విద్యాశాఖాదికారి-1 ఎస్.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాదికారి-2 కె.శివాజీలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల 23 నుంచి మార్చి 14వ తేది వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. సిబియస్‌సి సిలబస్ ఉన్న పాఠశాలల్లో ప్రవేశం కోసం ఏప్రియల్ 2 2018 నుండి 31 మార్చి 2019లోపు జన్మించిన వారు అర్హులన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సిలబస్ ఉన్న పాఠశాలల్లో 2 జూన్ 2018 నుంచి 31 మే 2019 మధ్య జన్మించిన వారు అర్హులన్నారు. 2 ఏప్రియల్ 2018 నుండి 31 మార్చి 2019 లోపు జన్మించి వారు అర్హులన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిలబస్ ఉన్న పాఠశాలల్లో 2 జూన్ 2018 నుండి 31 మే 2019 మధ్య జన్మించిన వారు అర్హులన్నారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాదికారులు వెంకటేశ్వర్లు, శివాజీలు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆదరించండి.. అభివృద్ధి చేస్తా

## - విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీలో మీనా కుమారి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం ప్రజలు అభిమానించి, ఆదరించి ఓట్లు వేస్తే అభివృద్ధి చేస్తానని స్వాతంత్ర అభ్యర్థి మంచ మీనా కుమారి తెలిపారు. దర్శిలో ఆమె శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీ



గౌతమి డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ పెన్‌లు దర్శి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయనున్న మంచ మీనా కుమారి పంపిణీ చేశారు. గౌతమి డిగ్రీ కళాశాల విద్యార్థులకు మంచా మీనా తన సొంత నిధులతో ఎగ్జామ్ ప్యాడ్,పెన్ను ప్రతి విద్యార్థికి పంపిణీ చేశారు. పరీక్షలు బాగా రాయాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోపి, అడ్మిన్ నాని, వైస్ ప్రిన్సిపాల్ రామయోగి, అధ్యాపకులు వెంకటేశ్వర రెడ్డి, దేవాదానం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీలో జయంత్ బాబు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బూరేపల్లి గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జి బి.ఎన్.విజయ్ కుమార్ పాల్గొన్నారు. మండల తెలుగుదేశం



పార్టీ శ్రేణులతో విజయ్ కుమార్ ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీకి సంబంధించిన అన్ని పథకాలను గురించి తెలియజేసి రేపు జరగబోయే 2024లో ఎలక్షన్లలో తమ అమూల్యమైన ఓటును ఆయుధంగా మార్చి మీ అభివృద్ధికి, మీ పిల్లల భవిష్యత్తుకు, రాష్ట్ర అభివృద్ధికి, గ్రామాల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించవలసినదిగా కోరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ మండవ రంగారావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు నున్నా బాలసుబ్రమణ్యం, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అడక స్వాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు బోడపాటి రామకృష్ణ, గ్రామ సర్పంచ్ రాయపాటి శేషయ్య,ఉపసర్పంచ్ బొమ్మనబోయినశ్రీనివాసరావు , తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు ప్రభాకర్ రావు, దొడ్డవరప్పాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ముల్లూరి మురళి, కొమ్మాలపాటి సుబ్బారావు, బులెట్ శేషయ్య, నాగరాజు, నవీన్, ఎంపీటీసీ భవాని, గ్రామస్థులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం అని టిడిపి నాయకులు సుధాకర్ అన్నారు. ప్రతి పల్లెకు టీడీపీ ప్రజయాత్ర, కార్యక్రమంలో భాగంగా ముండ్లమూరు మండలం, కెళ్ళంపల్లిలో సుధాకర్ అధ్యక్షతనసమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రకాశం మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్ మాట్లాడుతూ జగన్ మోహన రెడ్డి



ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రానికి ఒక్క ప్రాజక్ట్ కూడా సాధించలేదు అన్నారు. అయిదు సంత్సరాలుగా ప్రకాశం జిల్లాకు ఒరగ పెట్టింది ఏమి లేదు అని, టీడీపీ హయాంలో అభివృద్ధి తప్ప వైసీపీ ప్రభుత్వం ఏమి చేయలేదు అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిర్మించడం లో పూర్తిగా ఫెయిల్ అయినారు అన్నారు. రాష్ట్రానికి, రైల్వే ప్రాజెక్టులు, పోర్టులు నిర్మాణం, అమరావతి రాజదాని నిర్మాణాలు ఇలా ఎన్నో అగి పోయినాయి అని అన్నారు. టీడీపీ, జనేసేన గెలిస్తే అన్ని సాధించడం సులభంగా ఉంటుంది అని ప్రజలకు తెలిపారు.

# ఘనంగా అన్నా క్రిష్ణ చైతన్య జన్మదిన వేడుకలు







మార్కాపురం, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సెక్రెటరీ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్ ఆధ్వర్యంలో గిద్దలూరు ఎమ్మెల్యే మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు సమక్షంలో డాక్టర్ అన్నా కృష్ణ చైతన్య జన్మదిన వేడుకలు శుక్రవారం సాయంత్రం ఏఎంసి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్నా చైతన్య చేత వైసిపి నాయకులు కేక్ కట్ చేయించి స్వీట్స్ అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైతన్యకు పలువురు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా చైతన్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా వెంకట బద్రీనాథ్, ఏఎంసి మాజీ చైర్మన్‌లు గుంటక సుబ్బారెడ్డి, గొలమారి శ్రీనివాస రెడ్డి, బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పిఎల్‌పి యాదవ్, ఏఎంసి వైస్ చైర్మన్ పానుగంటి మురళి, పట్టణ వైసిపి ప్రధాన కార్యదర్శి బొగ్గరపు శేషయ్య, ఏఎంసి డైరెక్టర్లు సయ్యద్ మక్బూల్ బాషా, ఈ.రంగస్వామి గౌడ్ ఇందిర, ఊటుకూరి సురేష్, మున్సిపల్ మాజీ ఇంచార్జి చైర్మన్ ఎస్ కె షేక్షావలి, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కోశాధికారి రామడుగు వెంకట రమేష్, మండల ప్రజా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్ కె ముహమ్మద్ రఫి, వైసిపి ప్రచార కమిటీ చైర్మన్ మయూరి ఖాసిం, మాజీ జడ్పిటిసి జవ్వాజి రంగారెడ్డి, వైసీపీ పట్టణ మాజీ అధ్యక్షులు బట్టగిరి తిరుపతిరెడ్డి, తర్లుపాడు మండల వైసీపీ అధ్యక్షులు మురారి వెంకటేశ్వర్లు, వైసిపి పట్టణ బిసి సెల్ అధ్యక్షులు దొంతా నాగరాజు గౌడ్, పార్టీ నాయకులు ఎం.ఉత్తంకుమార్ తదితరులు ఉన్నారు.

# నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పథకాలు పెంపొందించుకోవాలి

## - జిల్లా చీఫ్ మేనేజర్ అబ్దుల్ రహీం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: నిరుద్యోగ యువత స్వయం ఉపాధి అవకాశాల ద్వారా వారి జీవన యొక్క విధానాన్ని పెంపొందించు కొరకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని కెనరా బ్యాంక్ జిల్లా చీఫ్ జనరల్ మేనేజర్ అబ్దుల్ రహీం అన్నారు. ముండ్లమూరు మండలం పెద ఉల్లగల్లు గ్రామంలో ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి పథకం ద్వారా ఏర్పాటు చేసుకున్న కుమార్ ఐస్ క్రీమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైయస్సార్ క్రాంతి పదం డిపిఎం పి డేవిడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి పథకం ద్వారా జిల్లాలో అనేకమంది నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు ద్వారా వైయస్సార్ క్రాంతి పథకం ద్వారా ఋణాలు మంజూరు చేస్తున్నట్లు, యూనిట్లు నిర్వహించుకునే నిరుద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. బ్యాంకు లింకేజ్ డిపియం బత్తుల సుబ్బారావు మాట్లాడుతూ నిరుద్యోగులు తమ బ్యాంకులలో ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను తీసుకొని వారి కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి వైపు పయనించే విధంగా కృషి చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి ఏరియా కోఆర్డినేటర్ వసుంధర దేవి, ఏపీఎం హనుమంతరావు, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరావు, కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ గురవయ్య మోహన్ రావు, గ్రామ సర్పంచ్ జనమాల నాగేంద్రం పిచ్చయ్య, డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ గోపరబోయిన వెంకట్రావు, యూనిట్ నిర్వహకురాలు దార్ల. దేవమ్మ, గ్రామ సంఘం అధ్యక్షురాలు కుంటా పేరమ్మ, మరియమ్మ పాల్గొన్నారు. అనంతరం ఐస్ క్రీమ్ యూనిట్‌ను చీఫ్ మేనేజర్ ప్రారంభించారు.

# సీఎం జగన్ ను కలిసిన వెన్న హనుమారెడ్డి దంపతులు

మార్కాపురం, మేజర్ న్యూస్: వైఎస్సార్సీపీ రాష్ట్రకార్యదర్శి, వి . హెచ్. ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి మరియు వారి సతీమణి తర్లుపాడు జెడ్పీటీసీ వెన్నా ఇందిరా ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిగారిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సీఎం జగన్ ఒంగోలుకు విచ్చేశారు.



సీఎం జగన్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో వెన్నా దంపతులు సీఎం జగన్ మోహన్ రెడ్డి ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# మాట తప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా విద్యార్థి యువత చిరకాల ఆకాంక్ష ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం నిధులు కేటాయిస్తానని మాట తప్పిన ముఖ్యమంత్రి త్రిబుల్ ఐటీ సొంత భవనాలు ఏర్పాటు చేస్తామని రామాయపట్నం పోర్టు ప్రకాశం జిల్లా కలుపుతామని కోర్టు ద్వారా ప్రకాశం జిల్లాలో ఉన్న యువత విద్యార్థికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని ముఖ్యమంత్రి యువత విద్యార్థికి న్యాయం చేస్తారని ఎదురు చూస్తే ప్రకాశం విద్యార్థికి యువతకు నిరాశ ఎదురయిందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలు ఇచ్చిన మాటను తప్పి మళ్లీ ఎలక్షన్లకు వెళ్తే ప్రకాశం జిల్లా ప్రజలు ఏ విధంగా ఓట్లు వెయ్యాలి అని విద్యార్థి జేఏసీ డిమాండ్



చేస్తుంది. త్వరలో పెనుగొండ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చి ఐదు సంవత్సరాలైనా పశ్చిమ ప్రకాశాన్ని సస్యశ్యామలం చేస్తా అన్న ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా రైతులను కూడా మోసం చేశారని రాయపాటి జగదీష్ ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు త్వరలో జిల్లా వ్యాప్తంగా పర్యటించి విద్యార్థి యువతని చైతన్యవంతం చేస్తావని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కార్తీక్ కరుణాకర్, సూర్య కృష్ణ, అవినాష్, లోకేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అవార్డుకి ఎంపికైన సూదనగుంట వాలంటీర్ భాగ్యలక్ష్మి

పొదిలి మేజర్ న్యూస్ : సూదనగుంట సచివాలయం వాలంటీర్ దేశం భాగ్యలక్ష్మి సేవా వజ్ర మరియు మండల స్థాయి టెస్టిమోనియల్స్ అవార్డ్ లకి ఎంపికైన సందర్భంగా సూదనగుంట సర్పంచ్ కసిరెడ్డీ కోటిరెడ్డి మరియు దేశం సుబ్బారెడ్డి భాగ్యలక్ష్మి నీ తన



నివాసంలో అభినందించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీర్ వ్యవస్థ ప్రజలకు సేవ చేయడానికి బాగా ఉపయగపడుతుందని వాలంటీర్లు భాగ్యలక్ష్మి నీ ఆదర్శంగా తీసుకుని ఇంకా బాగా పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి ప్రభుత్వానికి, సూదనగుంట గ్రామానికి,సచివాలయానికి మంచిపేరు తీసుకురావాలని.

# సమస్యను పరిష్కరించిన విద్యుత్ శాఖ

పొదిలి మేజర్ న్యూస్ : పొదిలి నగర పంచాయతీ బ్యాంక్ కాలనీలో విద్యుత్ సమస్యకు చెక్ పెట్టిన విధ్యుత్ శాఖ అధికారులు. స్థానిక బ్యాంకి కాలనీలో వాకా ఆదేశాల మేరకు విద్యుత్ అప్ అండ్ డౌన్ సమస్య లేకుండా 100kv నూతన ట్రాన్స్ఫర్మర్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్విచ్ ఆన్ చేసిన మరిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి.ఈ కార్యక్రమంలో ఏఈ అంకబాబు కు, లైన్ మెన్ కాశిరెడ్డి, సిబ్బందికి పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి

### తెలుగుదేశం పార్టీలో చేరిన మార్టూరు విజయనగరం కాలనీవాసులు

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఏలూరి



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మార్టూరు గ్రామం విజయ నగరం కాలనీకి చెందిన కొమర వీరబ్రహ్మం, కొమర శివ, తన్నీరుశ్రీను తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బండి చందర్రావు, బూదయ్య, తోగటి వెంకటసుబ్బయ్య, తుమ్మల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగన్‌కు స్వాగతం పలికిన శిద్ధా సుధీర్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో పేదల ఇంటి స్థలాల పంపిణీ కార్యక్రమానికి శుక్రవారం ఒంగోలు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని టిటిడీ పాలక మండలి సభ్యులు శిద్ధా సుధీర్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. అగ్రహారం హెలిప్యాడ్ వద్ద సిఎంకు పుష్ప గుచ్ఛం అందజేసిన సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఎం సుధీర్ కుమార్‌ను అప్యాయంగా పలకరించారు.





## చంద్రబాబుతోనే అభివృద్ధి, సంక్షేమం:వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: జాతీయ తెలుగుదేశంపార్టీ, జనసేన పార్టీ సంయుక్తంగా ఇంటింటికి తెలుగుదేశం మీ మాట - నా బాట, జనసేన టిడిపి జనబాట కార్యక్రమం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బాపట్ల మండలం, ఆసోదివారిపాలెం గ్రామములో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో వెళ్లి టిడిపి, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టోను మహిళా మణులకు వివరించారు.

అనంతరం తన గురించి వివరించే పుస్తకం, చీర, చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో జనసేన, టిడిపి ఉమ్మడి యమ్.యల్.ఏ అభ్యర్థి గా వస్తున్నానని, ప్రజలు అందరూ ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం దృష్టికి సమస్యలను తీసుకెళ్లిన వెంకటరెడ్డి

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: ఒంగోలు పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి మాజీ జడ్పీటీసీ, ప్రస్తుతం వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి తీసుకెళ్లారు. కొనకనమిట్ల మండలంలో ఉన్న 20 సంవత్సరాలు దాటినఅసైన్మెంట్ భూములను( ఫ్రీ హెూల్డ్ అసిమెంట్ భూములుగా) మార్చాలని మండలంలోని కొంతమంది చిన్న సన్నకారు రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే మండలంలోని ఈ విషయమై స్థానిక తహసీల్దారుకి వివరించగా కొన్ని సర్వే నెంబర్లు మా లాగిన్‌లో లేవని తెలిపారు. వెంటనే సానుకూలంగా స్పందించిన సీఎం జగన్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కి సమస్యను వెనువెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.



## చెత్త ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

### ఒంగోలులో ఎక్కడ పట్టినా చెత్తా చెదారం

### జన చైతన్య యాత్ర బృందంతో అంబేద్కర్ కాలనీవాసుల ఆవేదన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎక్కడ పట్టినా చెత్తా, చెదారం, వచ్చే ఎన్నికల్లో చెత్త ప్రభుత్వాన్ని గద్దె దించుతామని నగర ప్రజలు జనచైతన్య బృందం ముందు శభధం చేస్తున్నారు. 10 డివిజన్ అధ్యక్షులు తెళ్ళ హరీష్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా జనచైతన్య యాత్ర 93వ రోజు ఒంగోలులోని 10వ డివిజన్ అంబేద్కర్ కాలనీలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి మాదాసు సాయి నాయుడు, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు ఉంగరాల వాసు, సుంకర కళ్యాణి, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు,38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ, 15వ డివిజన్ అధ్యక్షులు మర్రిపూడి ఉదయ్, 25వ డివిజన్ ఉపాధ్యక్షులు నరేష్ చెన్ను, వీర మహిళలు అనూష, మర్రిపూడి మాధవి, జనసేన నాయకులు అరవింద్ బాబు ముత్యాల, బాయ్‌రెడ్డి వేణు, అవినాష్ నాయుడు పర్చూరి, కిరణ్ శనగల నాయుడు, సాగర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను అవమానించిన దేశ ద్రోహి హమారా ప్రసాద్‌ను శిక్షించాలి

### ఏపి ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఈదర విజయ భాను



ఒంగోలు, మేజర్‌న్యూస్: హమారా ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అద్యక్షులు ఈదర విజయభాను పత్రికా ప్రకటన ద్వారా తీవ్రంగా ఖండించారు. ఒక దళిత జాతి బిడ్డకు ఇంతటి గౌరవం దక్కడం ఇష్టం లేక అక్కసుతో రాజ్యాంగాన్ని రచించింది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాదని సుమారుగా 200 మంది సభ్యులు వ్రాశారని, వారందరి సంతకాలతో కూడిన రాజ్యాంగం ఒరిజినల్ కాపీ పార్లమెంట్లో వుందని దాన్ని నేనుచుసానని దేశాన్ని దేశ ప్రజలను తప్పుదోవపట్టిస్తూ భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ని భారత రాజ్యాంగాన్ని దారుణంగా అవమానించిన సదరు హమారా ప్రసాద్ వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రభుత్వం అతనిపై చట్టపరమైన చర్యలు తిసుకోనవలసినదిగా ఈ ప్రభుత్వాన్ని విజయభాను సవినయంగా కోరారు.

## ఇంటింటికి జనసేన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఇమ్మడి కాశీనాథ్



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో శుక్రవారం'ఇంటింటికి జనసేన' కార్యక్రమాన్ని మొదటి రోజు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.వి.సురేష్, తోట కాశీరావు, మట్టం శ్రీనివాసులు, బెల్లంకొండ రామక్రిష్ణ, చలపతి, సాయి, ఆదిత్య, షఫీ, తోట కోటేశ్వరరావు, పిచ్చయ్య, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాల పేరుతో మోసం చేస్తున్న జగన్ రెడ్డి

### ఒంగోలులో మరలా అవే అబద్దాలు

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: మాజీ సీఎం చంద్రబాబు నాయుడు 2 సెంట్లు ఇళ్ల పట్టా ఇస్తే దాన్ని సెంటుకు కుదించి మోసం చేసిన ఘనత సీఎం జగన్ రెడ్డికి దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విమర్శించారు. శుక్రవారం టీడీపి శ్రేణులతో కలిసి విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు పేదలకి టిడ్కో గృహాలు ఇస్తే వాటిని ఇవ్వకుండా జగన్మోహన్రెడ్డి సైకోయిజంను చూపుతున్నారని తెలిపారు.టీడీపి అధికారంలోకి వస్తే కనిగిరిలో నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పారు.వెలిగొండ ప్రాజెక్ట్ ఊసెత్తక పోవడం అన్యాయమన్నారు. ట్రిపుల్ ఐటీ, నిమ్జ్ ను పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు.జగన్రెడ్డి ఒంగోలులో తిరిగి అవే అబద్ధాలు చెప్పారని అన్నారు.గృహనిర్మాణానికి కేంద్ర నిధులతోనే సరిపెట్టి రాష్ట్ర నిధుల నుంచి ఒక్కరూపాయి ఇవ్వకుండా పేదలను అప్పులపాలు చేశాడని అన్నారు. ఈ



సమావేశంలో టీడీపి నాయకులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, వివిఆర్ మనోహర రావు, రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, షేక్ ఫిరోజ్, తమ్మనేని వెంకటరెడ్డి, చిలకల వెంకటేశ్వర రెడ్డి, బుల్లా బాలబాబు, జంషేర్ అహ్మద్, గాయం తిరుపతిరెడ్డి, షరీఫ్, కాసుల శ్రీరాములు యాదవ్, ఓబులురెడ్డి, గుడిపాటి ఖాదర్, సుభాని, ఆచాల రవి, అహ్మద్, గండికోట రమేష్, బ్రహ్మారెడ్డి, చిన రామిరెడ్డి, కొండలు, నాగార్జున, మస్తాన్ బాబు, మణికంఠ, షద్రఖ్, మిన్ను, కృష్ణారెడ్డి, దానియేలు, మాలకొండరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, హరి కృష్ణ, ఏడుకొండలు, నరసింహ, మాల్యాద్రి, రమేష్‌రెడ్డి, దశరథ, బాలకృష్ణ పాల్గొన్నారు.